# వైఎస్ఆర్-అన్నమయ్య

తెలుగు జాతీయ దినపత్రిక వార్త

గురువారం 03 అక్టోబర్ 2024


## గిరిజన సాధికారతపై పోస్టరు విడుదల

**రాయచోటి, అక్టోబరు 2, ప్రభాతవార్త:**
గిరిజన సాధికారతపై ప్రధాన మంత్రి జన్ జాతీయ ఉన్నత గ్రామ అభియాన్ పథకానికి సంబంధించిన పోస్టరును బుధవారం జిల్లా కలెక్టర్ శ్రీధర్ చామకూరి విడుదల చేశారు. కలెక్టరేట్‌లోని వీడియో కాన్ఫరెన్స్ హాలులో కలెక్టర్ మాట్లాడుతూ ప్రధాన మంత్రి జన్ జాతీయ ఉన్నత గ్రామ అభియాన్ పథకం, గిరిజనులు మరియు గిరిజన ప్రాంతాల సాధికారతకు ఎంతో మేలు చేస్తుందన్నారు. ఈ పథకంలో 17 మంత్రిత్వ శాఖల సమన్వయంతో 25 కార్యాచరణలు ఉంటాయన్నారు. గిరిజన గ్రామాలకు విద్యుద్దీకరణ, రహదారుల సదుపాయం, అంగన్‌వాడీ కేంద్రాల ఏర్పాటు తదితర అంశాలన్నీ ఇందులో పొందుపరిచారన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా గిరిజన శాఖాధికారి తేజస్విని, గిరిజన శాఖ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



## స్వచ్ఛత హి సేవపై ర్యాలీ

**దువ్వూరు, అక్టోబర్ 02, ప్రభాతవార్త:**
మండల కేంద్రమైన దువ్వూరు నందు స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా ఆధ్వర్యంలో స్వచ్ఛత హి సేవ కార్యక్రమంలో భాగంగా మూడు రోడ్ల కూడలి నుంచి ఎస్బీఐ బ్యాంకు వరకు ర్యాలీ నిర్వహించారు. అనంతరం ప్రధాన రహదారిలో ఉన్న మహాత్మా గాంధీ మరియు, అమర జీవి పొట్టి శ్రీరాములు విగ్రహాలకు పూల మాల వేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో ఎస్బీఐ బ్యాంక్ మేనేజర్ శ్యామ్, అసిస్టెంట్ మేనేజర్ తారికేశ్వరి మరియు బ్యాంకు సిబ్బంది, బీసీ పాయింట్ సిబ్బంది పాల్గొన్నారు.




# గ్రామ సభల ద్వారా పంచాయతీల అభివృద్ధి - మంత్రి రాంప్రసాద్‌రెడ్డి

### - పంచాయతీ అభివృద్ధి ప్రణాళికతో గ్రామాల రూపురేఖలు మార్చాలి - కలెక్టర్



**లక్కిరెడ్డిపల్లె, అక్టోబర్ 02, ప్రభాతవార్త :**
గ్రామ సభల ద్వారా ప్రజా ప్రణాళికలు రూపొందించుకొని పంచాయతీలు అన్ని రంగాలలో సమగ్రంగా అభివృద్ధి చెందాలని రాష్ట్ర రవాణా, యువజన క్రీడాశాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్‌రెడ్డి తెలిపారు. బుధవారం జాతిపిత మహాత్మగాంధీ జయంతి సందర్భంగా స్వచ్ఛతా హి సేవా కార్యక్రమాలను పటిష్టంగా నిర్వహించిన మేరకు లక్కిరెడ్డిపల్లెలో ప్రజాదర్బార్ ప్రత్యేక గ్రామసభ, ప్రణాళిక కార్యక్రమాన్ని స్థానిక సర్పంచ్ సుద్దల అహల్య అధ్యక్షతన నిర్వహించారు. ఈ గ్రామ సభలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల నిర్దేశించిన 29 అంశాలలో పంచాయతీ అభివృద్ధి ప్రణాళికలను ప్రజల భాగస్వామ్యంతో రూపొందించడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమానికి జిల్లా మంత్రి మండిపల్లి రాంప్రసాద్, జిల్లా కలెక్టర్ చామకూరి శ్రీధర్ ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా గాంధీ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. అనంతరం మంత్రి మాట్లాడుతూ స్వాతంత్ర్యం సిద్దించి 75 సంవత్సరాలు గడిచిన పిదప ప్రధాని మోడీ, రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు నాయకత్వంలో రాబోయే అమృత కాలంలో గ్రామ స్వరాజ్యాన్ని, అభివృద్ధిని కాంక్షిస్తూ సర్పంచ్ అధ్యక్షతన ఈ ప్రత్యేక గ్రామసభను ఏర్పాటు చేయడం ఎంతో సంతోషించదగ్గ విషయమన్నారు. భారతదేశం యొక్క ఆకాంక్షిత జిల్లాలలో 750 గ్రామ పంచాయతీలలో రాష్ట్రం నుంచి 12 పంచాయతీలు ప్రత్యేక గ్రామసభల ప్రజా ప్రణాళికకు ఎన్నిక కాగా అందులో లక్కిరెడ్డిపల్లె ఉండడం మనందరి అదృష్టమని ఆయన తెలిపారు. రాబోయే 25 సంవత్సరాల అమృతకాలంలో మానవ వనరులు, మౌళిక వసతులు, నిధుల సమీకరణ, వినియోగం ప్రణాళిక బద్దంగా జరగాలని, జిల్లాలో చేపట్టిన స్వచ్ఛతా హి సేవ కార్యక్రమాలలో జిల్లా కలెక్టర్ ఆధ్వర్యంలో జిల్లా నందలి స్వచ్ఛ కార్మికులు, అధికారులు, ప్రజలందరూ భాగస్వాములు కావడంతో ఉత్తమ పనితీరుతో సఫారీ కర్మచారి అంశంలో మన జిల్లాకు అవార్డు రావడం గర్వకారణమన్నారు. రాబోయే ఐదు సంవత్సరాలలో అన్నమయ్య జిల్లాను అన్ని విధాలా అభివృద్ధిలో పరుగులు పెట్టిస్తారని ఆకాంక్షిస్తున్నామన్నారు. అన్నమయ్య జిల్లాలో తాగు, సాగునీటి సమస్య ఉందని, ఈ పరిస్థితులన్నీ సమర్థవంతంగా ఎదుర్కొని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఆధ్వర్యంలో రాష్ట్రంలో తాగునీరు, సాగునీరు అందించేందుకు కృషి చేస్తామని మంత్రి పేర్కొన్నారు. 100 రోజుల్లోనే అనేక సంక్షేమ కార్యక్రమాలను అమలు చేస్తున్న ఘనత ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుకు దక్కుతుందన్నారు. లక్కిరెడ్డిపల్లె మండలంలో నీటి సమస్య ఉందని, ఇప్పటికే నియోజకవర్గంలో సుమారు 100 బోర్లను వేయించామని, రాబోయే నాగులున్న సంవత్సరాలలో వెలిగల్లు ద్వారా కాలువలు సరి చేసి చెరువులకు నీరు అందించేందుకు కృషి చేస్తామన్నారు. ఈ ప్రత్యేక గ్రామసభలను ఉపయోగించుకొని సమగ్రంగా అభివృద్ధి చెందాలని ఆకాంక్షిస్తున్నట్లు పేర్కొన్నారు. జిల్లా కలెక్టర్ చామకూరి శ్రీధర్ మాట్లాడుతూ స్వచ్ఛతా హి సేవ కార్యక్రమాలలో గ్రామ పంచాయతీలలో జరిగిన గ్రామ సభల్లో దాదాపు 1.20 కోట్ల మంది హాజరు కావడం జరిగింది. సఫాయి మిత్రులు గ్రామ సర్పంచులు, మెంబర్లు, ప్రజాప్రతినిధఉలు, అధికారులు అందరూ పాల్గొన్నారు. ఎక్కడ చెత్త ఉందో గుర్తించి వాటిని తొలగించి పారిశుధ్య కార్యక్రమాలు చేయడం జరిగిందన్నారు. జిల్లావ్యాప్తంగా జరిగిన కార్యక్రమాలను మంత్రి ఎప్పటికప్పుడు, ముఖ్యమంత్రి రాష్ట్ర స్థాయి అధికారులతో మాట్లాడి సహాయ సహకారాలు అందించిన ఫలితంగా మన జిల్లాకు సఫారీ కర్మచారి అంశంలో అవార్డు దక్కడం జరిగిందన్నారు. అనంతరం 75 సంవత్సరాలు పైబడిన వృద్దులను సఫారీ కర్మ చారి క్లాస్ మిత్రులను, కళాకారులను, వివిధ అంశాలలో ప్రతిభ చూపిన వారిని మంత్రి, కలెక్టర్ ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో తహశీల్దార్ లక్ష్మీ ప్రసన్న, బిజెపి మండల అధ్యక్షుడు కొండూరు వెంకట్రామరాజు, మాజీ ఎపిఐఐసి చైర్మన్ చంద్రశేఖర్‌రెడ్డి, మాజీ జడ్పిటిసి రెడ్డెయ్య యాదవ్, రాజంపేట డాక్టర్ సెల్ ప్రధాన కార్యదర్శి షఫీ నాయక్, మండల టిడిపి బిసి సెల్ నాయకులు శంకరపు జయరాం, గురుస్వామి, మాజీ సర్పంచులు, మాజీ ఎంపిటిసిలు, పలు శాఖల అధికారులు, టిడిపి నాయకులు, కార్యకర్తలు, ప్రజలు పాల్గొన్నారు.

## అహింసా మార్గాన్ని నిర్దేశించిన మహా నాయకుడు గాంధీ

### - రాష్ట్రష రవాణా క్రీడా శాఖామంత్రి మండిపల్లి రాంప్రసాద్‌రెడ్డి



**రాయచోటి, అక్టోబరు 2, ప్రభాతవార్త:**
మహాత్మ గాంధీ ప్రపంచంలోని ప్రతి దేశానికి అహింసా మార్గాన్ని నిర్దేశించిన వమా నాయకుడని, ఆయన అడుగు జాడలు అహింసా మార్గాలను ప్రతి ఒక్కరూ ఆదర్శంగా తీసుకోవాలని రాష్ట్ర రవాణా క్రీడా శాఖామంత్రి మండిపల్లి రాంప్రసాద్‌రెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ ప్రపంచంలోని ప్రతి దేశానికి అహింసా మార్గాన్ని నిర్దేశించిన మహానాయకుడు మహాత్మగాంధీ అని ఆయన అడుగు జాడల్లో నడవాలని యువతను కోరారు. జాతిపిత ఆదర్శాలను ఆదర్శంగా తీసుకున్న ప్రధాని మోదీ, రాష్ట్ర సీఎం చంద్రబాబునాయుడు స్వచ్ఛతాహి సేవా కార్యక్రమాలను అమలు చేస్తూ దేశాన్ని, రాష్ట్రాన్ని స్వచ్ఛందంగా ఉంచేందుకు కృషి చేస్తున్నారని, ప్రజలు స్వచ్ఛత కార్యక్రమాలలో భాగస్వాములై స్వచ్ఛ పట్టణాలు గ్రామాలుగా తీర్చిదిద్దుకోవాలని మంత్రి ప్రజలకు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో వివిధ జిల్లా అధికారులు, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## కూటమి పాలనలో గాడితప్పిన లా అండ్ ఆర్డర్

- ఇష్టమొచ్చినట్లు వైకాపా నాయకులు, కార్యకర్తలపై దాడులు
- నాలుగు నెలల్లోనే తీవ్రమైన ప్రజా వ్యతిరేకత
- వైకాపా పాలనలో జరిగిన అభివృద్ధిని వినియోగంలోకి తేవాలి
- ప్రైవేటీకరణ కోసమే మెడికల్ సీట్ల అనుమతి రద్దు
- వేముల మండలంలో యథేచ్ఛగా అక్రమ మైనింగ్
- మట్కా, జూదాల వల్లే పెరిగిన దొంగతనాలు
- కడప ఎంపీ వైఎస్ అవినాష్‌రెడ్డి



**పులివెందుల, అక్టోబరు 2, ప్రభాతవార్త :**
రాష్ట్ర చరిత్రలో ఎన్నడూలేని విధంగా కూటమి ప్రభుత్వ పాలనలో లా అండ్ ఆర్డర్ దారి తప్పిందని, కూటమి ప్రభుత్వం రాష్ట్ర వ్యాప్తంగా పోలీసులను ఉపయోగించుకుని వైకాపా నాయకులు, కార్యకర్తలపై ఇష్టం వచ్చినట్లు దాడులు చేస్తున్నారని, సీఎం చంద్రబాబునాయుడు రాజకీయ లబ్ధి కోసం దేవుడిని కూడా వదిలిపెట్టలేదని కడప ఎంపీ వైఎస్ అవినాష్‌రెడ్డి అన్నారు. పులివెందులలోని వైఎస్ఆర్‌సీపీ కార్యాలయం నందు బుధవారం ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడారు. నాలుగు నెలల్లోనే కూటమి ప్రభుత్వంపై ప్రజావ్యతిరేకత తీవ్రమైందని ఆయన అన్నారు. పులివెందులతో పాటు జిల్లా వైఎస్ఆర్ సీపీ నేతలపై దాడులు చేస్తున్నారని, అందుకు నిదర్శనం రాజగోపాల్‌రెడ్డిని నడిరోడ్డుపై కొట్టుకుంటూ టీడీపీ ఆఫీస్‌కు తీసుకువెళ్లడం అన్నారు. కాలం ఎప్పుడూ ఒకేలా ఉండదన్నారు. వైకాపా పాలనలో జరిగిన అభివృద్ధి నిర్మాణాలను వినియోగంలోకి తేవడానికి తెదేపా నేతలు కృషి చేయాలన్నారు. పులివెందులకు అధునాతనమైన ఆసుపత్రిని, మెడికల్ కళాశాలను అప్పటి సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి నిర్మించారని, కానీ వచ్చే ఏడాది ప్రైవేటీకరణ చేయాలన్న దురుద్దేశంతోనే మంజూరైన 50సీట్లను వద్దు అని రాసి పంపించిన ఘనత కూటమి ప్రభుత్వానిదే అన్నారు. తిరుమల లడ్డూ వివాదంపై సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పుతో కూటమి ప్రభుత్వంపై మొట్టికాయలు వేసిందన్నారు. స్థానిక తెదేపా నాయకులు గత ప్రభుత్వంలో జరిగిన నిర్మాణ పనులను వినియోగంలోకి తెచ్చేందుకు కృషి చేసి ప్రజల అభిమానాన్ని పొందాలని ఎంపీ అవినాష్‌రెడ్డి హితవు పలికారు.

## గెజిట్ నిబంధనల మేరకే ఎగ్జిబిషన్ ధరలు విక్రయించాలి

### ప్రజల సొమ్ము దోచుకోవాలని చూస్తే సహించేది లేదు

### టిడిపి నాయకులు జీవి ప్రవీణ్‌కుమార్ రెడ్డి




**ప్రొద్దుటూరు, అక్టోబర్ 02, ప్రభావార్త:**
ప్రొద్దుటూరు పట్టణంలో అంగరంగ వైభవంగా నిర్వహించే దేవి నవరాత్రుల ఉత్సవాలలో భాగంగా ఏర్పాటుచేసే ఎగ్జిబిషన్‌లో మున్సిపల్ గెజిట్ నిబంధనల మేరకే ధరలు విక్రయించాలని, అలా కాకుండా ప్రజల సొమ్మును దోచుకోవాలని చూస్తే సహించేది లేదని టిడిపి నాయకులు జీవి ప్రవీణ్‌కుమార్ రెడ్డి హెచ్చరించారు. బుధవారం తన కార్యాలయంలో ఆయన విలేకరులతో మాట్లాడుతూ ముందుగా ప్రొద్దుటూర ప్రజలకు ఆయన దసరా శుభాకాంక్షలు తెలిపారు. దేశంలోనే దసరా వేడుకలలో రెండో మైసూరుగా ప్రసిద్ధిగాంచిన ప్రొద్దుటూరు పట్టణంలో ప్రొద్దుటూరు మున్సిపాలిటి ఆధ్వర్యంలో ఏర్పాటుచేసే మున్సిపల్ ఎగ్జిబిషన్‌కు ఎంతో ప్రాముఖ్యత ఉందన్నారు. గత ఐదు సంవత్సరాల వైసీపీ పాలనలో ఎగ్జిబిషన్‌లో చేసిన పరాలకాలు అందరికి తెలిసిందేనన్నారు. గతంలో మాజీ ఎమ్మెల్యే రాచమల్లు శివప్రసాద్ రెడ్డి అనుచరులు ఎగ్జిబిషన్ వేలం పాట పాడి చివరలో 45 లక్షల ద్వారా మున్సిపాలిటికి చెల్లించలేదని విమర్శించారు. తక్షణమే మున్సిపల్ అధికారులు ఆర్ఆర్ యాక్ట్ ప్రకారం వారి దగ్గర నుండి బకాయిలను వసూలు చేయాలని విజ్ఞప్తి చేశారు. ఈ సంవత్సరం కూడ ఎగ్జిబిషన్‌లో మున్సిపల్ గెజిట్ నిబంధనల మేరకే ధరలు విక్రయించాలని కూటమి ప్రభుత్వానికి ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడకు చెడ్డపేరు రాకుండా పర్యవేక్షించాలని మున్సిపల్ అకారులకు విజ్ఞప్తి చేశారు. ఒక వేళ ఎగ్జిబిషన్‌లో అధిక ధరలు విక్రయించి ప్రజలసొమ్ము దోచుకోవాలని ప్రయత్నిస్తే సహించేది లేదని ఆయన హెచ్చరించారు. మాజీ ఎమ్మెల్యే రాచమల్లు స్థానికంగా ఉన్న సమస్యలపై మాట్లాడకుండా రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, కూటమి ప్రభుత్వాన్ని విమర్శలు చేయడం సరికాదన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబును కూటమి ప్రభుత్వాన్ని విమర్శించే ముందు గత వైసీపీ అరాచక పాలనను గుర్తు తెచ్చుకోవాలని సూచించారు. ఈ సమావేశంలో టిడిపి నాయకులు ఆవుల దస్తగిరయ్య తదితరులు పాల్గొన్నారు.

## ఇద్దరు మోసగాళ్లు అరెస్ట్

### - రూ.2కోట్లు విలువైన 37 కార్లు స్వాధీనం

### - మీడియా సమావేశంలో ఎస్పీ హర్షవర్ధన్‌రాజు



**కడప క్రైం, అక్టోబరు 2, ప్రభాతవార్త:**
జిల్లా స్థాయిలో ప్రభుత్వ అధికారులు పరిచయమని, నెలకు రూ. 30 వేలు కారుకు అద్దె చెల్లిస్తామంటూ కొద్ది నెలలు అద్దె చెల్లించి కార్లు తిరిగి ఇవ్వకుండా, కార్లకు అద్దె చెల్లించకుండా ఉంటూ మోసం చేసిన నబీకోటకు చెందిన నిమ్మకాయల వెంకట శశిదర్‌రెడ్డి(38), షేక్ జిలానీ(21)లను అరెస్టు చేసి వారి వద్ద నుంచి రూ.2కోట్లు విలువైన వివిధ కంపెనీల 37 కార్లు స్వాధీనం చేసుకోవడం జరిగిందని జిల్లా ఎస్పీ వి.హర్షవర్ధన్‌రాజు తెలిపారు. బుధవారం ఆయన విలేకరుల సమావేశంలో వివరాలు వెల్లడించారు. అద్దె పేరిట మరో 34 కార్లను తీసుకొని యజమానులను మోసం చేసి కుదువ పెట్టినట్లు విచారణలో గుర్తించామన్నారు. వివిధ వ్యక్తుల వద్ద రూ.47లక్షలకు కుదువ పెట్టిన మొత్తం 37 కార్లను స్వాధీనం చేసుకున్నామన్నారు. అతి తక్కువ సమయంలో కేసు చేదించి నిందితులను అరెస్టు చేయడంతో పాటు రూ.2కోట్ల విలువైన కార్లను రికవరీ చేసిన ఇన్‌ఛార్జి డీఎస్పీ రమాకాంత్ పర్యవేక్షణలో కడప తాలూకా సీఐ వెంకటేశ్వర్లు, ఎస్పై తాహిర్ హుసేన్, సిబ్బంది హెడ్ కానిస్టేబుల్ శేఖర్, విద్యాసాగర్, పోలీసులు రమేష్, సునీల్‌లను ఎస్పీ ప్రత్యేకంగా అభినందించారు.

## మహాత్మగాంధీ ఆశయాలు స్ఫూర్తిగా చేసుకుందాం



**కడప క్రైం, అక్టోబరు 2, ప్రభాతవార్త:**
జాతిపిత మహాత్మ గాంధీ 155వ జయంతి సందర్భంగా బుధవారం జిల్లా పోలీసు కార్యాలయంలో జిల్లా ఎస్పీ హర్షవర్ధన్‌రాజు జాతిపిత చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. అనంతరం ఎస్పీ మాట్లాడుతూ అహింసనే ఆయుధంగా చేసుకొని బ్రిటీష్ వారిని ఎదిరించి, శాంతియుతంగా పోరాడి దేశానికి స్వాతంత్ర్యాన్ని అందించి చరిత్రలోనే మహోన్నత వ్యక్తిగా, జాతిపితగా నిలిచారని కొనియాడారు. మహాత్మ గాంధీ చేసిన ఉద్యమాలు, సంస్కరణలు గుర్తు చేశారు. స్వదేశీ విధానం, గ్రామాల అభివృద్ధి, సమైక్యతా భావాన్ని గుర్తు చేసుకున్నారు. అలాంటి మహనీయుని ఆలోచనలు, ఆశయాలు అందరికి ఆదర్శ ప్రాయమని జిల్లా ఎస్పీ పేర్కొన్నారు. కార్యక్రమంలో అదనపు ఎస్పీ (అడ్మిన్) ప్రకాష్‌బాబు, ఏఆర్‌డీఎస్పీ మురళీధర్, ఆర్ఐలు వీరేష్, టైటస్, శ్రీశైలరెడ్డి, పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

## చెత్తకు సిగ్గులేదు - అధికారులకు చిత్త శుద్ది లేదు

### నిధులు జోబుల్లోకి - చెత్త వీధుల్లోకి



**రాజంపేట, అక్టోబర్ 02, ప్రభాతవవార్త :**
పట్టణ ప్రాంతాలైన రాజంపేట రైల్వే కోడూరు పరిశుభ్రతకు నిదర్శనంగా ఉండాల్సింది పోయి వాటికి భిన్నంగా ఉండడం విశేషం. ప్రభుత్వం గత 15 రోజుల పాటు స్వచ్ఛహిత కార్యక్రమాన్ని అత్యంత పకడ్బందీగా చేపట్టడం జరిగింది. అయితే రెండు నియోజకవర్గాల్లోని అనేక ప్రాంతాల్లో అధికారులు ప్రజాప్రతినిధులు వచ్చిన చోట పనులు చేసి వాళ్లు రాని రోజుల్లో స్వచ్ఛహిత కార్యక్రమాన్ని చెత్త కిందనే వేస్తున్నట్లు తెలుస్తోంది. మహాత్మాగాంధీ పుట్టినరోజు కూడా గ్రామాల్లోనే కాదు పట్టణ ప్రాంతాల్లో కూడా బుధవారం రోడ్ల పై ఎక్కడ పడితే అక్కడ దుర్వాసన వెదజల్లుతూ ప్రజలకు దర్శనమిస్తున్నాయి. దీన్నిబట్టి చూస్తే వీటి పనులు చేపట్టాల్సిన పరిశుభ్రతను పాటించాల్సిన సంబంధిత పంచాయితీలు మున్సిపాలిటీ అధికారులు వచ్చిన నిధులను నాయకులతో కుమ్మక్కై జెబుల్లో నింపుకొని ఇళ్లల్లో వీధుల్లో చెత్తను రోడ్లపై పడేసి ప్రజలకు తీవ్ర అనారోగ్యాలను గురి చేస్తున్నట్లు తెలుస్తోంది. గ్రామాలలో పంచాయితీలలో ఇప్పటికీ వైసిపి సర్పంచులే ఉండడంతో ఆ పంచాయితీలో ఉన్న అధికారులు ప్రభుత్వ మారి నాలుగు నెలలైనా మార్పు రానట్లు తెలుస్తోంది. పారిశుద్యానికి పచ్చదనానికి ప్రగతికి ఆదర్శంగా పట్టుకొమ్మల్లా ఉండాల్సిన పంచాయితీలే అపరిశుభ్రతకు ఆనవాళ్లుగా మారుతున్నాయి. వీటిపట్ల సంబంధిత పంచాయితీ అధికారులైన కోడూరు, రాజంపేట ఈఓలను వివరణ కోరగా నిధులు బెత్తెడు, పనులు బారడు అన్న చందంగా ఉన్నాయన్నారు. కోట్ల రూపాయల పన్నులు ఇతరత్రా ఆదాయాలు వచ్చే కోడూరు రాజంపేట పట్టణాలే వీధుల్లో చెత్త కుప్పలతో దర్శనమిస్తూ మురికికి మూలస్థంభాలుగా నిలవడం విశేషం.

## గాంధీజి ఆశయాలను నెరవేరుద్దాం : ఎమ్మెల్యే

**మదనపల్లె, అక్టోబర్ 2 ప్రభాతవార్త :**
మహాత్మగాంధీ కలలు కన్న ఆశయాలను నెరవేరుద్దామంటూ ఎమ్మెల్యే షాజహాన్‌బాషా తెలిపారు. గాంధీ జయంతి సందర్భంగా మున్సిపల్ కార్యాలయ ఆవరణంలో గాంధీ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా మున్సిపల్ పారిశుద్ధ్య కార్మికులకు శాలువలు కప్పి ఘనంగా సన్మానించారు. అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో ఎమ్మెల్యే మాట్లాడుతూ మహాత్మగాంధీ గ్రామ స్వరాజ్యం కోసం ఎనలేని కృషి చేశారన్నారు. ముఖ్యమంత్రి నారాచంద్రబాబునాయుడు గాంధీజి ఆశయాలకు అనుగుణంగా పరిపాలన సాగిస్తున్నారన్నారు. గ్రామీణ ప్రాంతాల్లోని పేద ప్రజలకు సంక్షేమ ఫలాలు అందించడమే ధ్యేయంగా ప్రభుత్వం పనిచేస్తోందన్నారు. సబ్‌జైలులో గాంధీజి జయంతి సందర్భంగా ఖైదీలకు స్వీట్లు పంచిపెట్టారు. ఖైదీలను ఉద్దేశించి ఎమ్మెల్యే మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత ఎక్కడ కాని అనవసరమైన తప్పుడు కేసులు పెట్టి జైలుకు పంపిన దాఖలాలు లేవన్నారు. అదే వైకాపా హాయంలో గత ఏడాది 600లకు పైగా తప్పుడు కేసులు పెట్టి జైలుకు పంపారన్నారు. ప్రభుత్వ ఏరియా ఆసుపత్రిలో రోగులకు పండ్లు పంచిపెట్టారు. నిమ్మనపల్లె, రామసముద్రం మండలాల్లో గాంధీ జయంతి సందర్భంగా పాల్గొన్నారు. మున్సిపాలిటిలో జరిగిన గాంధీ జయంతి వేడుకల్లో ఛైర్‌పర్సన్ మనూజారెడ్డి, మున్సిపల్ కమీషనర్ ప్రమీళ, కౌన్సిలర్లు కరీముల్లా, గాంధీ, టిడిపి నాయకులు పాల్గొన్నారు.



గాంధీ విగ్రహానికి పూలమాల వేస్తున్న ఎమ్మెల్యే

## అంగరంగ వైభవంగా శరన్నవరాత్రుల మహోత్సవాలు



**ప్రొద్దుటూరు, అక్టోబర్ 02, ప్రభాతవార్త:**
ప్రొద్దుటూరు పట్టణంలో వెలసిన శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి దేవి ఆలయంలో 134వ దసరా ఉత్సవాలను ఆర్యవైశ్య సభ ఆధ్వర్యంలో అంగరంగ వైభవంగా నిర్వహించనున్నట్లు ఆర్యవైశ్య సభ అధ్యక్షులు బుశెట్టి రామ్మోహణ రావు తెలిపారు. మంగళవారం ఆలయంలో ఉత్సవాలకు సంబంధించిన ఆహ్వాన పత్రాలను మంగళవారం ఆవిష్కరించారు. ఈ సంధబ్బంగా ఆయన మాట్లాడుతూ శరన్నవ రాత్రుల సంధబ్బంగా రోజూ అమ్మవారి అలంకారాలు నిత్యనూతనంగా భక్తులకు కన్నులు విందు చేస్తాయన్నారు. అక్టోబర్ 3వ తేది గురువారం శరన్నవరాత్రుల మహోత్సవాలలో బాగంగా మొదటి రోజు ఉదయం వాసవీ కన్యకాపురాణాన్ని తెచ్చే వేడుకలలో పాలకొల్లు బ్యాండ్, కోలాటం, పూణా మనీష్ టెల్, సుయోగ్ బ్రాస్ బ్యాండ్ 70మంది కళాకారులతో వాయిద్యం ఆకట్టుకుంటుదన్నారు. 9న బిందె సేవ రోజున షోలాపూర్‌కు చెందిన 15మంది కళాకారులతో మహిళా వీరా గేస్ ప్రదర్శణ, సాయంత్రం స్వర్ణ శ్రీ చక్ర మేరువునకు అభిషేకాలు, 12న విజయదశమి సంధర్భంగా షమీ దర్శణం నిర్వహిసానతరు. భక్తులు దేవి శరన్నవ రాత్రి వేడుకల్లో పాల్గొని అమ్మవారిని దర్శించి తీర్థప్రసాదాలను స్వీకరఇంచాలని ఆయనకోరారు. ఈ కార్యక్రమంలో ఆర్యవైశ్య సభ ఉపాధ్యక్షుడు జొన్నలగడ్డ రవీంద్రబాబు, కార్యదర్శి మురికి నాగేశ్వర రావు, సుబ్రమణ్యం,శంకర్, పోలేపల్లి రాజబాబు, ఓబులేసు, వెంకటేశ్వర్లు, రవీంద్ర, సుబ్బారావు, సాయికుమార్, బాలరాజు, జొన్నలగడ్డ రామచంద్ర, ప్రకాష్, కెవి చలపతి తదితరులు పాల్గొన్నారు.

## దసరా ఉత్సవాల ఏర్పాట్లను పరిశీలించిన జిల్లా ఎస్పీ



**ప్రొద్దుటూరు, అక్టోబర్ 02, ప్రభాతవార్త:**
ప్రొద్దుటూరు పట్టణంలోనేటి నుండి నిర్వహించే దసరా ఉత్సవాల భద్రత ఏర్పాట్లపై ఆయా దేవాలయాలను, ప్రాంతాలలో పరిశీలించి అనంతరం పోలీస్ అధికారులతో జిల్లా ఎస్పీ వి.హర్షవర్ధన్ రాజు సమీక్ష నిర్వహించారు. జిల్లాలోని ప్రొద్దుటూరు పట్టణంలో దసరా ఉత్సవాల నేపధ్యంలో బుధవారం జిల్లా ఎస్పీ హర్షవర్ధన్ రాజు పట్టణంలో విస్తృతంగా పర్యటించారు. అమ్మవారి శాల, శివాలయం, కొర్రపాడురోడ్డులోని జమ్మిచెట్టు, ఎగ్జిబిషన్ నిర్వహించే ప్రాంతాలను సందర్శించారు. అనంతరం త్రీ టౌన్ పోలీస్‌స్టేషన్‌లో సమీక్షా సమావేశం నిర్వహించి పోలీస్ అధికారులకు బందోబస్తు ఏర్పాట్లపై పలు సూచనలు చేశారు. ఎలాంటి ఘటనలకు తావు లేకుండా పటిష్ట బందోబస్తు ఏర్పాటుచేయాలన్నారు. ఎక్కడా ట్రాఫీక్‌కు అవాంతరం లేకుండా చూడాలని ఆదేశించారు. నిరంతరం అప్రమత్తంగా ఉంటూ విధులు నిర్వర్తించాలన్నారు. ఈ కార్యక్రమంలో స్పెషల్ బ్రాంచ్ ఇన్స్‌స్పెక్టర్ యు.వెంకటకుమార్, ప్రొద్దుటూరు వన్‌టౌన్ సీఐ రామకృష్ణారెడ్డి, టూ టౌన్ సీఐ యుగంధర్, త్రీటౌన్ సీఐ గోవిందరెడ్డి, రూరల్ సీఐ బాల మద్దిలేటి, సిబ్బంది పాల్గొన్నారు.

## అక్రమవాహనాలపై పోలీసుల దాడులు



కలికిరి, అక్టోబరు 2, ప్రభాతవార్త:
మండల కేంద్రంలో వాహనాలకు రికార్డులు సక్రమంగా లేకుండా అక్రమంగా రవాణా చేస్తున్న వాహనాలపై అదే విధంగా మద్యం సేవించి వాహనాలు నడిపే ద్విచక్ర వాహనదారులపై కలికిరి సీఐ రెడ్డిశేఖర్‌రెడ్డి తన సిబ్బందితో దాడులు నిర్వహించారు. ఈ సందర్భంగా రికార్డులు సరిగా లేని వాహనాలకు, మద్యం సేవించి వాహనాలు నడిపేవారు, సెల్ మాట్లాడుతూ వాహనాలు నడిపిన వారికి సీఐ జరిమానా విధించారు. సీఐ మాట్లాడుతూ వాహనాలు నడిపేవారు లైసెన్సులు కలిగి ఉండాలని, వాహనాలకు పత్రాలు కూడా ఉండాలన్నారు. మద్యం సేవించి వాహనాలు నడిపి ప్రమాదాలకు గురి చేస్తే క్రిమినల్ చర్యలు తప్పవన్నారు. అనంతరం సీఐ పీఎస్‌లో జరిగిన సమావేశంలో దసరా పండగ సందర్భంగా ఊర్లకు వెళ్లే వారు పోలీసులకు సమాచారం ఇవ్వాలన్నారు. ఊర్లకు వెళ్లే సమయంలో విలువైన వస్తువులు, నగదు ఉంచకూడదన్నారు. నగలను బబ్యాంక్ లాకర్లలో ఉంచుకోవాలని అలాగే ఊర్లకు వెళ్లేటప్పుడు పక్కింటి వారికి తెలిపి పోలీసులకు సమాచారం ఇవ్వాలని ఆ పరిసరాలలో పోలీసు సిబ్బందితో బందోబస్తు ఏర్పాటు చేసి చోరీలు జరగకుండా చర్యలు చేపడతామన్నారు.

## వీఆర్వోలకు స్థాన చలనం

కలికిరి, అక్టోబరు 2, ప్రభాతవార్త:
మండలంలో వీఆర్వోలుగా పనిచేస్తున్న పలువురిని బదిలీ చేస్తూ జిల్లా చామకూరి శ్రీధర్ ఉత్తర్వులు విడుదల చేశారు. కలికిరి-2 వీఆర్వో విజ్ఞాన్‌ను మదనపల్లె మండలం బసినికొండ పంచాయతీకి బదిలీ చేశారు. అదే విధంగా మర్రికుంటపల్లె వీఆర్వో కృష్ణయ్యను నెమళ్లపల్లె మండలం బండ్లపల్లె పంచాయతీకి బదిలీ చేశారు. అక్కడ పనిచేస్తున్న వేణుగోపాల్‌ను మర్రికుంటపల్లె వీఆర్వోగా నియమించారు. పత్తేగడ పంచాయతీ వీఆర్వో సుధాకర్‌ను బదిలీ చేస్తూ ఆయన స్థానంలో మదనపల్లె మండలం పీటీఎం పంచాయతీలో వీఆర్వోగా పని చేస్తున్న సదాశివయ్యను పత్తేగడ పంచాయతీ వీఆర్వోగా నియమించారు. మహల్ వీఆర్వో దొరస్వామిని బదిలీ చేస్తూ ఆయన స్థానంలో ఆదిలక్ష్మిని వీఆర్వోగా నియమించారు. కలికిరి-1 వీఆర్వో తస్లీమాను కలికిరి మండలం గుండ్లూరు పంచాయతీ వీఆర్వోగా బదిలీ చేశారు. కలికిరి-1కు ప్రసాద్‌రెడ్డిని వీఆర్వోగా నియమించారు.

## గాంధీ జయంతి వేడుకలు



బ్రహ్మంగారిమఠం, అక్టోబర్ 02 (ప్రభాతవార్త ):
స్థానిక వీరబ్రహ్మేంద్ర జూనియర్ కళాశాల కరస్పాండెంట్ మాజీ మంత్రి డిఎల్. రవీంద్రరెడ్డి, మేనేజింగ్ డైరెక్టర్ ఎస్‌కె వల్లి ఆదేశాల మేరకు జాతీయ సేవా పథకం (ఎన్ఎస్ఎస్) ఆధ్వర్యంలో మోహన్‌దాస్ కరంచంగ్ గాంధీ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఇందులో బాగంగాగాంధీ చిత్రపటానికి నివాళులర్పించిన ప్రిన్సిపాల్ ముండ్లపాటి చంద్రశేఖర్ మాట్లాడుతూ ఆంగ్లేయుల పాలన నుండి భారతదేశానికి స్వాతంత్ర్యంత సాధించిన నాయకులలో అగ్రగణ్యుడు గాంధీజీ అని కొనియాడారు. సహాయ నిరా కరణ, సత్యాగ్రహము ఆయన ఆయుధాలన్నారు. మురికివాడలు శుభ్రం చేఇస అన్ని మతాలు, కులాలు, ఒకటే అని చాటిచెప్పిన మహనీయుడు గాంధీజి అని నేటి అలాంటి మహనీయులను స్మరించుకుంటూ వారి అడుగుజాడలలో నడవాలన్నారు. ఈ కార్యక్రమంలో కళాశాల అధ్యాపకులు స్వప్న, కుమారి, సందీప్, విద్యార్థిని, విద్యార్థులు పాల్గొన్నారు.

## ఘనంగా మహాత్మ గాంధీ జయంతి

ముద్దనూరు, అక్టోబర్ 02, ప్రభాతవార్త:



మండలంలోని వైసీపీ కార్యాలయంలో బుధవారం జాతిపిత మహాత్మా గాంధి 155వ జయంతిని పురస్కరించుకొని వైఎస్సార్‌సీపీ మండల కన్వీనర్ శ్రీధర్ రెడ్డి గాంధీ చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ప్రతి ఒక్కరూ మహాత్మ గాంధి అడుగుజాడల్లో నడవాలని కోరారు. ఈ కార్యక్రమంలో సునీల్ యాదవ్, గోపాలకృష్ణయ్య, శ్రీనివాసులు, సూర్యమునిరెడ్డి, ప్రతాప్, వైకాపా నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



ఎంపీడీఓ కార్యాలయంలో... ఎంపిడిఓ కార్యాలయంలో మరియు అప్డేట్ పోలీస్ స్టేషన్ నందు గురువారం నాడు ఎంపీడీఓ ముకుంద రెడ్డి మరియు సీఐ దస్తగిరి మహాత్మా గాంధీ 155వ జయంతి సంధర్భంగా జాతిపిత మహాత్మా గాంధీ చిత్రప టానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో మండల అభివృద్ధి కార్యాలయం సిబ్బంది మరియు ఎస్ఐ మైనుద్దీన్, ఏఎస్ఐ శ్రీనివా సులు మరియు పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## మహాత్మునికి స్వచ్ఛతతో ఘన నివాళి

చాపాడు, అక్టోబర్ 02, ప్రభాతవార్త:



గాంధీ జయంతి పురస్కరించుకొని స్థానిక సీబీఐటీ ఇంజనీరింగ్ కళాశాల యందు బుధవారం నెహ్రూ యువ కేంద్రం ఆధ్వర్యంలో జాతిపిత మహాత్మా గాంధీకి స్వచ్ఛతలో ఘన నివాళి అర్పించారు. ఈ సంధబ్బంగా సామాజిక బాధ్యతగా వారి గ్రామాలలో స్వచ్ఛ భారత్ కార్యక్రమాలు నిర్వహించి ఆవశ్యకతను ప్రజలకు ప్రచారం చేసినపుడే గాంధీజి కలలు కన్న స్వచ్ఛ భారతదేశాన్ని చూడగలమని ఎంపీడీఓ శ్రీధర్‌నాయుడు, నెహ్రూ యువ కేంద్ర అధికారి మణికంఠలు తెలిపారు. అనంతరం పరిసర పరిశుభ్రత కార్యక్రమం, స్వచ్ఛత హి సేవ ర్యాలీ చేపట్టారు. ఈ కార్యక్రమంలో కళాశాల కరస్పాండెంట్ శ్రీనివాసులు రెడ్డి, పంచాయతీ కార్యదర్శి లక్ష్మి ప్రసన్న, జోష్ణ, సర్పంచ్ జాన్సన్, అమ్మ సేవా సమితి శివశంకర్ తదితరులు పాల్గొన్నారు.

## ఆర్టిడి కాలేజీలో గాంధీ జయంతి వేడుకలు

ప్రొద్దుటూరు అర్బన్, అక్టోబర్ 02, ప్రభాతవార్త:




స్థానిక రాణి తిరుమల దేవి కాలేజ్ ఆఫ్ సైన్సెస్ నందు మహాత్మా గాంధీ మరియు లాల్ బహాదూర్ శాస్త్రీ జయంతి వేడుకలను కరస్పాండేంట్ తరుణేంద్ర శేఖర్, ప్రిన్సిపల్ చంద్ర శేఖర్ రెడ్డి అధ్యక్షతన ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మొదటగా కరస్పాండెంట్, ప్రిన్సిపల్, అధ్యాపక బృందం మహాత్మా గాంధీ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. గాంధీజి ఆశయమైన గ్రామ స్వరాజ్యం సాధించినప్పుడే, దేశం అభివృద్ధి చెందినట్లు అని ప్రిన్సిపల్ టి.చంద్రశేఖర్ రెడ్డి తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కళాశాల డైరెక్టర్ సుబ్బరాయుడు, అధ్యాపకులు, అధ్యాపకేతర బృందం, అడ్డినిస్ట్రేటివ్ ఆఫీసర్ రాజు, కళాశాల ఎన్ఎస్ఎస్ టీం లీడర్ షావలి, దీక్షిత్‌కుమార్ యాదవ్, ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు, విధ్యార్థిని, విధ్యార్థులు పాల్గొని ఘనంగా మహాత్మగాంధికి నివాళులర్పించారు.

## సత్యం.. అహింస మార్గంలో భావితరాలు పయనించాలి



పులివెందుల, అక్టోబరు 2, ప్రభాతవార్త :
మహాత్మాగాంధీ చూపించిన శాంతి, సత్యం, అహింస మార్గంలో భావితరాలు పయనించి, భారత దేశాన్ని ప్రపంచ శాంతికాముక దేశంగా మార్చాలని పశ్చిమ రారలయసీమ జిల్లాల పట్టభద్రుల ఎమ్మెల్సీ భూమిరెడ్డి రామగోపాల్‌రెడ్డి అన్నారు. మహాత్మాగాంధీ జయంతి సందర్భంగా బుధవారం పట్టణంలోని గాంధీ సర్కిల నందు తెదేపా నాయకులతో కలిసి గాంధీ విగ్రహానికి ఆయన పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో తెదేపా నాయకులు బొజ్జ మైసూరారెడ్డి, ఏమిరెడ్డి, వెంకటేశ్వర్‌రెడ్డి, టైలర్ శివారెడ్డి, మహేశ్వర్‌రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

## అహింస మార్గంతోనే సమస్యలు పరిష్కారం

పులివెందుల, అక్టోబరు 2, ప్రభాతవార్త :
అహింసామార్గంతోనే సమస్యలు పరిష్కరించుకోవచ్చునని మున్సిపల్ ఇన్‌ఛార్జి వైఎస్ మనోహర్‌రెడ్డి అన్నారు. మహాత్మాగాంధీ జయంతి సందర్భంగా బుధవారం పట్టణంలోని పాత ఎమ్మెల్యే కార్యాలయం, మున్సిపల్ కార్యాలయాల వద్ద మున్సిపల్ ఇన్‌ఛార్జి వైఎస్ మనోహర్‌రెడ్డి, మున్సిపల్ ఛైర్మన్ డాక్టర్ వరప్రసాద్, మార్కెట్ కమిటి మాజీ ఛైర్మన్ చిన్నప్ప ఆధ్వర్యంలో మహాత్మాగాంధీకి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమీషనరు రాముడు, మున్సిపల్ కౌన్సిలర్లు, వైకాపా నాయకులు, మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.

## యూసీఐఎల్ ఆధ్వర్యంలో స్వచ్ఛత పక్వాడా

పులివెందుల రూరల్, అక్టోబరు 2, ప్రభాతవార్త :
యురేనియం కార్పొరేషన్ ఆఫ్ ఇండియా లిమిటెడ్ (యూసీఐఎల్) ఆధ్వర్యంలో మహాత్మాగాంధీ, లాల్ బహాదూర్ శాస్త్రిల జయంతి సందర్భంగా స్వచ్ఛత పక్వాడా 2024ను బుధవారం నిర్వహించారు. ఈ సందర్భంగా కాలనీ వాసులు, ఏపీ స్పెషల్ ఫోర్స్ ఉద్యోగులు, యూసీఐఎల్ సిబ్బంది కలిసి కాలనీ, గెస్ట్‌హౌస్, హాస్పిటల్, రోడ్లు, మైదానాలను శుభ్రం చేశారు. డీజీఎంలు సుమన్‌సర్కార్, కిషోర్‌భగత్ నేతృత్వంలో పరిసరాల పరిశుభ్రతను కాపాడుతామని ప్రతిజ్ఞ చేశారు. ఈ కార్యక్రమంలో యూసీఐఎల్ అధికారులు, సిబ్బంది ఉత్సాహంగా పాల్గొన్నారు. అందరు మహాత్ముడికి ఘనంగా నివాళులుగా తెల్లని దుస్తులు ధరించి ఈ కార్యక్రమంలో సి.మతివానన్, శ్రీకాంత్, కోటేశ్వరరావు, జె.కన్నన్, ఎస్‌వీఎస్ఎస్ బాబు, వికె శర్మ, రవిశంకర్, సోంజోయ్ ఛటర్జీ, హసనయ్య, నాగరాజు, రాజు, మునీర్, భద్రదాస్ పాల్గొన్నారు.

## స్టేట్‌బ్యాంకు ఆధ్వర్యంలో స్వచ్ఛతహీ సేవా

పులివెందుల రూరల్, అక్టోబరు 2, ప్రభాతవార్త :
పులివెందుల పట్టణంలోని స్టేట్‌బ్యాంకు అసోసియేషన్, నెహ్రూ యువకేంద్రం, స్నేహిత అమృతహస్తం సేవా సమితిల సంయుక్త ఆధ్వర్యంలో బుధవారం స్వచ్ఛతహీసేవా కార్యక్రమం ర్యాలీ నిర్వహించారు. ముందుగా పూలంగళ్ల సర్కిల్‌లోని పొట్టిశ్రీరాములు విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. స్వచ్ఛతహీసేవా కార్యక్రమంలో భాగంగా మెయిన్ బ్రాంచి నుండి పార్నపల్లె రోడ్డు మీదుగా పూలంగళ్ల వరకు నిర్వహించిన ఈ ర్యాలీని మున్సిపల్ కమీషనరు రాముడు, స్టేట్‌బ్యాంకు చీఫ్ మేనేజరు శ్యామలరావు, లోకల్ సెక్రెటరీ ఓబులేసు, స్నేహిత అమృతహస్తం సేవా సమితి అధ్యక్షుడు రాజులు ప్రారంభించారు. అనంతరం పార్నపల్లె బస్టాండు నుండి మెయిన్‌రోడ్డులను శుభ్రం చేశారు. ఈ కార్యక్రమంలో లోకల్ సెక్రెటరీలు వెంకటరామిరెడ్డి, రఫి, సిబ్బంది విజయలక్ష్మి, ప్రతిభ, మౌనిక, రాఘవేంద్రారెడ్డి, రఫి, గంగాధర్‌రావు, తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా మహాత్మాగాంధీ జయంతి వేడుకలు

పులివెందుల రూరల్, అక్టోబరు 2, ప్రభాతవార్త :
జాతిపిత మహాత్మాగాంధీ జయంతి వేడుకలను బుధవారం పులివెందులలో ఘనంగా నిర్వహించారు. పట్టణంలోని జేఎన్‌టీయూ ఇంజినీరింగ్ కళాశాలలో గాంధీ 155వ జయంతి వేడుకలను వైస్ ప్రిన్సిపల్ ప్రొఫెసర్ జి.వి.సుబ్బారెడ్డి అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా జాతిపిత మహాత్మాగాంధీ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఆయన చేసిన సేవలను స్మరించుకున్నారు. అలాగే ఆహారవిజ్ఞానశాస్త్ర, సాంకేతిక కళాశాలలో అసోసియేట్ డీన్ మాధవ ఆధ్వర్యంలో గాంధీ జయంతి వేడుకలు నిర్వహించారు. మహాత్ముని చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో అధ్యాపకులు, సిబ్బంది పాల్గొన్నారు.

## గాంధీజీ ఆశయసాధనకు కృషిచేయాలి

వేంపల్లె, అక్టోబరు 2, ప్రభాతవార్త :
జాతిపిత మహాత్మాగాంధీ ఆశయ సాధనకు ట్రిపుల్‌ఐటీ విద్యార్థులు కృషి చేయాలని ఎమ్మెల్సీ భూమిరెడ్డి రామగోపాల్‌రెడ్డి అన్నారు. ఇడుపులపాయ ట్రిపుల్‌ఐటీలో బుధవారం నిర్వహించిన మహాత్మాగాంధీ జయంతి వేడుకల్లో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా గాంధీజీ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశ స్వాతంత్ర్యం కోసం పోరాడిన మహనీయుడిని ఎన్నడూ మరువరాదన్నారు. ఎన్ఎస్ఎస్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఎమ్మెల్సీ మొక్కలు నాటి నీరు పోశారు. ఈ కార్యక్రమంలో ట్రిపుల్‌ఐటీ డైరెక్టరు కుమారస్వామిగుప్తా, ఏవో రవికుమార్, అకడమిక్ డీన్ రమేష్‌కైలాస్, తదితరులు పాల్గొన్నారు.

## సత్యం, అహింస మహాత్ముడి ఆయుధాలు



వేంపల్లె, అక్టోబరు 2, ప్రభాతవార్త :
సత్యం, అహింస మహాత్ముడి ఆయుధాలు అని వేంపల్లె మండల టీడీపీ కన్వీనరు రామమునిరెడ్డి అన్నారు. జాతిపిత మహాత్మాగాంధీ, లాల్ బహదూర్ శాస్త్రిల జయంతి సందర్భంగా బుధవారం మహాత్మాగాంధీ, స్వాతంత్ర్య సమరయోధులు, భారత మాజీ ప్రధాని లాల్ బహదూర్ శాస్త్రిల చిత్రపటాలకు వేంపల్లె తెదేపా నాయకులు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. దేశానికి వారు అందించిన సేవల గురించి కొనియాడారు. ఈ కార్యక్రమంలో తెదేపా నాయకులు వీరభద్ర, వేమకుమార్, దక్కారమేష్, పూలబక్ష, ఈశ్వరయ్య, ఆది, బాలకృష్ణారెడ్డి, భాస్కర్, బీజేపీ జిల్లా ఉపాధ్యక్షురాలు సుష్మ పాల్గొన్నారు. జాతిపిత మహాత్ముడు విశ్వమానవుడని ఏపీసీసీ ముఖ్య అధికార ప్రతినిధి డాక్టర్ ఎన్.తులసిరెడ్డి అన్నారు. మహాత్ముని 155వ జయంతి, లాల్ బహదూర్ శాస్త్రి 120వ జయంతి, కామరాజ్ నాడార్ 49వ వర్ధంతి వేడుకలను బుధవారం వేంపల్లెలో కాంగ్రెస్ నాయకులతో కలిసి ఆయన ఘనంగా నిర్వహించారు.

## ప్రతి విద్యార్థి మహాత్మగాంధీని ఆదర్శంగా తీసుకోవాలి

బద్వేలు అర్బన్, అక్టోబర్ 02 (ప్రభాతవార్త ):



ప్రతి విద్యార్థి చిన్ననాటినుంచే కష్టపడి చదివి ఉన్నత శిఖరాలకు చేరుకోవాలని అపుడే అనుకున్న లక్ష్యాలను సాధించగలరని అర్బన్‌ఎస్ఐ రవికుమార్ అన్నారు. బుధవారం లిటిల్‌ఫ్లవర్ పాఠశాలలో మహత్మగాంధీ జయంతిని పురస్కరించుకుని ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం వారు మాట్లాడుతూ చిన్న వయసునుంచే విద్యార్థులు కష్టపడి చదివి మహత్మగాంధీ లాంటి వారి ఆశయాలకు అనుగుణంగా నడుచుకోవాలన్నారు. ఈ కార్యక్రమానికి విచ్చేసిన ఎస్ఐ రవికుమార్‌ను పాఠశాల కరస్పాండెంట్ గొంటు విష్ణుకాంత్, పాఠశాల ఉపధ్యాయుని, ఉపాధ్యాయులు సాదరంగా ఆహ్వానించారు.

## గాంధీజయంతి వేడుకలు

బద్వేలు అర్బన్, అక్టోబర్ 02 (ప్రభాతవార్త ):
బద్వేలు పట్టణ అభివృద్ధి కమిటీ అధ్యక్ష, కార్యదర్శులు నానబాల వెంకటేశ్వర్లు, యోగివేమన యూనివర్సిటీ ఈసీమెంబర్ కె.సి.సుబ్బారావు, ఆర్యవైశ్య వర్తక సంఘం అధ్యక్షులు కేవి.సుబ్బారావు, సెక్రటరీ నాగరాజ, గురుమూర్తి, సత్తార్, తులసి సుబ్బారావు, సుబ్రమణ్యం, మెంటానరసింహరావు, రిటైర్డ్ పోలీసు గురువయ్యల ఆధ్వర్యంలో మహాత్మగాంధీ జయంతిని పురస్కరించుకుని పోరుమామిళ్ల, మైదుకూరు రోడ్డులోని గాంధీ కాంస్య విగ్రహాలకు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నేటి యువత గాంధీజీ ఆశయాలకు అనుగుణంగా నడుచుకోవాలని, అప్పుడే సమాజంలో హింస అనేది తగ్గిపోతుందన్నారు. దేశానికి స్వాతంత్ర్యం తేవడంలో గాంధీజీ ఒక ప్రత్యేక పాత్ర పోషించారన్నారు. ఈ కార్యక్రమంలో పేర్ల జనార్ధన్, వడ్లపూటి నాగభూషణం, వెంగళరావు, వల్లంకొండు సత్యనారాయణ, పత్తి సురేష్‌బాబు, బ్రహ్మదండు వెంకట సుబ్బయ్య, చిన్ని సురేష్, చీదళ్ల వెంకటేశ్వర్లు, కెఎంఆర్.బాష, బాల గురవయ్య పాల్గొన్నారు.

## రత్నం ఇఎం పాఠశాలలో మహనీయులకు ఘన నివాళి

బద్వేలు అర్బన్, అక్టోబరు 02 ప్రభాతవార్త :



స్వాతంత్ర్య సమరయోధుల పోరాటాలే స్వాతంత్ర్య ఫలాలు అని రత్నం ఇంగ్లీష్ మీడియం ఉన్నత పాఠశాల కరస్పాండెంట్ తలారి రత్నం అన్నారు. బుధవారం స్థానిక మహబూబ్ నగర్ వీధిలో ఉండే రత్నం ఇంగ్లీష్ మీడియం పాఠశాలలో జాతిపిత మహాత్మా గాంధీ, లాల్ బహుదూర్ శాస్త్రీల చిత్రపటాలకు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసినబద్దెన కళాపీఠం ఉపాధ్యక్షులు సి.వి. నాగేశ్వరరావు, ఏఎస్‌డబ్ల్యుఓ ఆనందరావులు మాట్లాడుతూ జాతిపిత మగాంధీ 1969 అక్టోబరు 2న గుజరాత్‌లోని పోరుబందర్‌లో జన్మించి అహింస అనే ఆయుధంతో బ్రిటీష్ సామ్రాజ్యాన్ని గడగడలాడించి దేశానికి స్వాతంత్ర్యం తీసుకువచ్చిన మహనీయులని కొనియాడారు. ప్రతి ఒక్క విద్యార్థి గాంధీజీ, లాల్ బహుదూర్ శాస్త్రీ లాంటి మహనీయుల అడుగుజాడల్లో పయనించి వారి ఆశయాలను నెరవేర్చే విధంగా కృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల కరస్పాండెంట్ తలారి రత్నం, అకడమిక్ డైరెక్టర్ శ్రీను, ప్రధానోపాధ్యాయులు జి.సుబ్బయ్య, పిఈటీ డేవిడ్ తో పాటు పలువురు ఉపాధ్యాయుని, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## మహనీయులకు ఘన నివాళి

బద్వేలు అర్బన్, అక్టోబరు 02 ప్రభాతవార్త :



జాతిపిత మహాత్మా గాంధీ జయంతి సందర్భంగా ఆర్యవైశ్య వర్తక సంఘం అధ్యక్షులు కె.వి.సుబ్బారావు, సెక్రటరి కొలిశెట్టి నాగరాజ, ఆవోపా అధ్యక్షులు నూకల రెడ్డెయ్య, సెక్రటరి సి.వి.నాగేశ్వరరావు, వైవీయూ ఈసీ.మెంబర్ కొండపల్లి చిన్న సుబ్బారావు,మహిళా మండలి అధ్యక్షురాలు దేవతి లలిత, స్టేట్ ఉపాధ్యక్షురాలు కొండపల్లిదేవి, వాసవిక్లబ్ అధ్యక్షులు భార్గవ్, సెక్రటరీ పెసల సుధాకర్, వనితాక్లబ్ అధ్యక్షరాలు అక్కిశెట్టి జ్యోతిర్మయి, సెక్రటరీ పబ్బతి శ్రీదేవి, మరియు యువజన సంఘం ఆధ్వర్యంలో మహత్మగాంధీ జయంతి వేడుకలను నిర్వహించారు. ముందుగా ఆయన విగ్రహాలకు పూలమాలలు వేసి నివాలులర్పించారు. ఈ కార్యక్రమంలో మునగా చలమయ్య,వైభవ్ ప్రసాద్, దర్శి వెంకటేశ్వర్లుపబ్బతి చక్రపాణి, ఉరిమి సుబ్బారావు, కొలిశెట్టి సుబ్బారావు, మడియాల సుబ్బయ్య, పబ్బతి సురేంద్ర బాబు, మెంటా ప్రసాద్, పబ్బతి సత్యనారాయణ, చాటకొండు వెంకటసుబ్బయ్య,మదుళ్లపల్లె సత్యం, పబ్బతి సత్యం, మధు, చిన్ని సురేష్‌బాబు, వందవాసి ధనమ్మ,దేవతిలక్ష్మిదేవి, చింతకుంట ధనలక్ష్మి, పేర్ల కళ్యాణి, బచ్చు నాగలక్ష్మి, జూటూరు కళ్యాణి , వసుంధరలతో పాటు పలువురు ఆర్యవైశ్య వర్తక సంఘం, ఆవోపా, యువజన సంఘం సభ్యులతో పాటు పలువురు కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

## సిద్దవటం పెన్నానదిలో బాలుడు మృతి

సిద్దవటం, అక్టోబరు 2, ప్రభాతవార్త:



సిద్దవటం పెన్నానదిలో కాజ్‌వే వద్ద ప్రమాదవశాత్తు బాలుడు పెన్నానది నీటిలో మృతి చెందాడు. వివరాల్లోకి వెళ్తే అన్నమయ్య జిల్లా పుల్లంపేట జెండామాను వీధికి చెందిన షేక్ జాఫర్ హుసేన్ కుమారుడు షేక్ ఇస్మాయిల్(6) బుధవారం పెన్నానదిలో మృతి చెందాడు. దసరా సెలవుల సందర్భంగా సిద్దవటంలోని కోటను చూసి అనంతరం పాత వంతెన వద్ద ఈత ఆడేందుకు పెన్నానది నీటిలోకి దిగి ఇస్మాయిల్ మృతి చెందాడు. స్థానికుల ద్వారా సమాచారం అందుకున్న ఒంటిమిట్ట సర్కిల్ ఇన్‌స్పెక్టర్ కృష్ణంరాజు నాయక్ మరియు సిద్దవటం పోలీసు ఘటనా స్థలానికి చేరుకొని గజ ఈతగాళ్ల సహాయంతో నీటిలో మునిగిన ఇస్మాయిల్‌ను బయటకు తీశారు. సిద్దవటం స్థానిక పోలీసు స్టేషన్‌లో స్థానిక ప్రైవేటు వైద్యాధికారి పరిశీలించి చనిపోయాడని సూచించడంతో కేసు నమోదు చేసి పోస్టుమార్టం నిమిత్తం కడప రిమ్స్ వైద్యశాలకు తరలించారు.

## అపుస్మా ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు అందుకున్న శ్రీ సాయి స్కూలు ఉపాధ్యాయినీ గంధంశెట్టి సౌందర్య

సిద్దవటం, అక్టోబరు 2, ప్రభాతవార్త:
ఏపీ ప్రైవేటు అన్ ఎయిడెడ్ స్కూల్స్ మేనేజ్‌మెంట్ అసోసియేషన్ కడప జిల్లా ఆధ్వర్యంలో కడప జిల్లా పరిషత్ సభా ప్రాంగణంలో బుధవారం జరిగిన ఉత్తమ ఉపాధ్యాయ అవార్డుల కార్యక్రమంలో సిద్దవటం శ్రీ సాయి స్కూలు ఉపాధ్యాయురాలు శ్రీమతి గంధంశెట్టి సౌందర్య ఉత్తమ ఉపాధ్యాయురాలుగా గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ భూమిరెడ్డి రామ్‌గోపాల్‌రెడ్డి, ఉపాధ్యాయ ఎమ్మెల్సీ రామచంద్రారెడ్డి చేతుల మీదుగా అవార్డును అందుకున్నారు. ఈ సందర్భంగా పాఠశాల కరస్పాండెంట్ పోలు వెంకట సుబ్బయ్య, ప్రిన్సిపల్ రేవతిదేవి, ఉపాధ్యాయినీ, ఉపాధ్యాయులు ఆమెకు శుభాకాంక్షలు తెలిపారు.

## మహత్మ గాంధీ ఆశయ సాధన కోసం కృషి చేద్దాం

సిద్దవటం, అక్టోబరు 2, ప్రభాతవార్త:



మండల కేంద్రమైన సిద్దవటం తహసీల్దారు కార్యాలయంలో బుధవారం 155వ గాంధీ జయంతి సందర్భంగా తహసీల్దారు మురాద్ షావలీ గాంధీజీ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అహింసే ఆయుధంగా చేసుకొని బ్రిటీష్ వారిని ఎదిరించి శాంతియుతంగా పోరాడి దేశానికి స్వాతంత్ర్యాన్ని అందించి చరిత్రలోనే మహోన్నత వ్యక్తిగా నిలిచారని కొనియాడారు. గాంధీజీ కలలు గన్న స్వరాజ్యాన్ని గ్రామ గ్రామాన విస్తరించే విధంగా చేసే బాధ్యతలు మనందరిపై ఉందన్నారు. జాతిపిత మహత్మ గాంధీ ఆశయ సాధన కోసం కృషి చేద్దామని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల ఆర్ఐ అనురాధ, వీఆర్వోలు, వీఆర్ఏలు పాల్గొన్నారు.

## మెరుగైన విద్య, వినూత్న టెక్నాలజీల బోధనే ధ్యేయం

కురబలకోట, అక్టోబర్ 2 ప్రభాతవార్త:
ఇంజనీరింగ్ విద్యార్థులకు నాణ్యమైన విద్య, వినూత్న టెక్నాలజీలతో కూడిన విద్యను అందించడమే జీవిఐసి లక్ష్యమని కరస్పాండెంట్ ఎన్‌వి.రమణారెడ్డి అన్నారు. ఇందులో భాగంగా అనుభవం కలిగిన నూతన ప్రిన్సిపాల్, డైరెక్టర్, ఎంబిఏ ప్రిన్సిపాల్, అడ్మినిస్టేట్ అధికారులను నియమించడం జరిగిందన్నారు. ఐఐటి, మెకానికల్ అండ్ ఇండస్ట్రియల్ ఇంజనీరింగ్‌లో డాక్టరేట్ పొందిన డాక్టర్ నారాయణస్వామిని ప్రిన్సిపాల్‌గా, శ్రీ వెంకటేశ్వర యూనివర్శిటిలో స్టడీస్ అండ్ సోషల్‌వర్క్స్ విభాగంలో డాక్టరేట్ పొందిన బి.రవీంద్రాను అడ్మినిస్టేట్‌డైరెక్టర్‌గా నియమించడం జరిగింది. 13ఏళ్ళు ఆఫ్రికాలోని హితోఫియాలో సోషల్ విభాగంలో ప్రొపెసర్ పనిచేసిన రవీంద్రాను నియమించడం జరిగింది. ఎంబిఏ విభాగంలో డాక్టరేట్ పొందిన మదుసూదన్‌ను ఎంబిఏ వైస్ ప్రిన్సిపాల్‌గా నియమించడం జరిగింది. విక్రమ్ సింహపురిలో ఏంబిఏ నవీన్‌ను అడ్మినిస్టేట్ ఆపీసర్‌గా నియమించడం జరిగిందన్నారు. ఈ కొత్త బృందం నియామకంతో కళాశాలలో బోధనేతర మానవ వనరులను సక్రమంగా వినియోగించుకోవాలని ఆయన కోరారు.

## మహాత్మా గాంధీ 155వ జయంతి వేడుకలు

ప్రొద్దుటూరు, అక్టోబర్ 02, ప్రభాతవార్త:



ప్రొద్దుటూరు పట్టణం రామేశ్వరం బాల బాలికల గ్రంధాలయంలో బుధవారం జాతిపిత మహాత్మాగాంధీజి 15వ జయంతి వేడుకలను ఘణంగా నిర్వహించారు. ఈ సంధబ్బంగా ఆయన చిత్రపటానికి విశ్రాంత ప్రధానోపాధ్యాయులు రాజశేఖర్ రాజు పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సంధబ్బంగా ఆయన మాట్లాడుతూ గాంధీజి అహింస అనే ఆయుధంతో స్వాతంత్ర్యం వచ్చేందుకు కృషి చేశారన్నారు. అనేక మార్లు జైలు శిక్ష అనుభవించారన్నారు. వారి త్యాగాల ఫలితమే మనదేశానికి స్వాతంత్ర్యం వచ్చిందన్నారు. ఈ కార్యక్రమంలో లైబ్రేరియన్ యస్.ప్రతాపుడు, గ్రంధాలయ రికార్డు అసిస్టెంట్ ఇబ్రహీం సాహెబ్, పి.రాంబాబు, శ్రీనివాసులురెడ్డి పాల్గొన్నారు.

## గాంధీ స్ఫూర్తితో రాహుల్ జోడోయాత్ర

### కాంగ్రెస్ నాయకులు రెడ్డిసాహెబ్

మదనపల్లె, అక్టోబర్ 2 ప్రభాతవార్త :



మహత్మగాంధీ స్పూర్తితో కాంగ్రెస్ పార్టీ నాయకులు రాహుల్‌గాంధీ దేశ వ్యాప్తంగా జోడో యాత్ర, భారత్ న్యాయయాత్ర ద్వారా పాదయాత్ర చేయడం జరిగిందని నియోజకవర్గ కాంగ్రెస్ నాయకులు రెడ్డిసాహెబ్ తెలిపారు. బుధవారం కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో మహత్మగాంధీ 155వ జయంతిని పురస్కరించుకొని ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ దేశ స్వాతంత్ర్యం కోసం మహత్మగాంధీ అలుపెరగిన పోరాటం చేశారన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు ముబారక్, ఖాదర్‌బాషా, మీనా, డాక్టర్ ఎస్‌కె.బాషా, ఈశ్వరమ్మ, శరత్‌కుమార్‌రెడ్డి, మహమ్మద్ అలీ, నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

## జాతిఫిత గాంధీజి సిద్దాంతాలను అనుసరించాలి

కురబలకోట, అక్టోబర్ 2 ప్రభాతవార్త:
జాతిఫిత గాంధీజి అనుసకరించిన సిద్దాంతాలను ప్రతి ఒక్కరూ పాటించాలని మిట్స్ ప్రొపెసర్ డాక్టర్ ప్రదీప్‌కుమార్ అన్నారు. బుధవారం మిట్స్ ఇంజనీరింగ్ కళాశాలలో గాంధీ జయంతిని నిర్వహించారు. ఆయన చిత్రపటాన్ని ఏర్పాటు చేసి పూలమాలలు వేసి నివాళులర్పించారు. సత్యాగ్రహం, అహింస అనే ఆయుదాలతో ప్రపంచానికి పరిచయం చేసిన మహాత్ముడని ఆయన అన్నారు. ఆస్త్రాలతో ఆయన బ్రిటీష్ సామ్రాజ్యాన్ని తరిమికొట్టారు. ఆయన సిద్దాంతాలను నేటితరం యువత పాటించాలని కోరారు. ఈకార్యక్రమంలో ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు, విభాగాధిపతి వృద్విరాజ్, విద్యార్థులు పాల్గొన్నారు.

## అండర్-19 క్రీడాపోటీలు విశ్వం విద్యార్థుల ప్రతిభ

కురబలకోట, అక్టోబర్ 2 ప్రభాతవార్త:
గ్యారంపల్లి ఏపిఆర్‌జేసి జూనియర్ కళాశాలలో జరిగిన జిల్లా పోటీల్లో విశ్వం విద్యార్థులు ప్రతిభ కనపరిచారు. అక్కడ జరిగిన రాష్ట్ర స్థాయి ఎంపికలకు ఈ విద్యార్థులు టెన్నికాయిల్, త్రోబాల్‌లో ప్రతిభ కనపరిచారు. విశ్వం సిబిఎస్ఈ స్కూల్ విద్యార్థులు రబీ బాలికల విభాగంలో అయూషప్రియ, సంధ్యనా, చంద్రహాసిని, బాలుర విభాగంలో ఎన్.కుమర్‌రెడ్డి, శరత్‌కుమార్, త్రోబాల్‌లో బాలికలు పి.సమ్‌రిన్, టెన్నికాయిట్‌లో ఆశికాలు ప్రతిభ కనపరచి రాష్ట్ర స్థాయికి ఎంపికయ్యారని కళాశాల ప్రిన్సిపాల్ రోజ్లిన్ ప్రియ తెలిపారు. ప్రతిభ కనపరచిన విద్యార్థులను విశ్వ విద్యాసంస్థల కరస్పాండెంట్ ఎం.ప్రభాకర్‌రెడ్డి, ప్రిన్సిపాల్, అద్యాపకులు అభినందించారు.

## గ్రామాభివృద్దికి కూటమి ప్రభుత్వం పెద్దపీట : ఎమ్మెల్యే

నిమ్మనపల్లె, అక్టోబర్ 2 ప్రభాతవార్త :
రాష్ట్రంలో నూతనంగా ఏర్పడిన కూటమి ప్రభుత్వం గ్రామాభివృద్దికి పెద్దపీట వేసిందని మదనపల్లె ఎమ్మెల్యే షాజహాన్‌బాషా అన్నారు. నిమ్మనపల్లె పంచాయితీలోని పెద్దరాజులపల్లె, తవళం పంచాయితీలోని గుంటావారిపల్లె గ్రామాల్లో నూతనంగా నిర్మించేందుకు సిసిరోడ్డకు బుధవారం భూమిపూజ చేశారు. ఈ సందర్బంగా నిమ్మనపల్లె సర్పంచ్ పాపులమ్మ దంపతులు ఎమ్మెల్యేకు ఘన సన్మానం చేశారు.

## ఘనంగా మహాత్మాగాంధి 155వ జయంతి వేడుకలు

ఖాజీపేట, అక్టోబర్ 02, ప్రభాతవార్త:



మండలంలోని పలు గ్రామాల్లో బుధవారం మహాత్మ గాంధి 155వ జయంతి వేడుకలను ఘణంగా నిర్వహించారు. ఈ సంధబ్బంగా గ్రామాల్లోని పంచాయతీ కార్యలయాల వద్ద సర్పంచులు ప్రభుత్వ కార్యాలయాల వద్ద అధికారులు, ప్రజాప్రతినిధులు గాంధీజి విగ్రహాలకు, చిత్రపటాలకు పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. ఖాజీపేట బస్టాండ్ కూడలి నందు గాంధీ విగ్రహానికి మాజీ మంత్రి డీఎల్ రవీంద్రా రెడ్డి, టిడిపి మండల అధ్యక్షుడు లక్ష్మిరెడ్డి, ఖాజీపేట మేజర్ పంచాయతీ సెక్రటరీ రమణారెడ్డి, కాంగ్రెస్ పార్టీ నాయకులు గున్నంపాటి వెంకటరమణ గాంధీ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఖాజీపేట ప్రాథమిక ఆరోగ్య కేంద్రం నందు ఆరోగ్య సిబ్బంది డాక్టర్ ముబీన్, ఆరోగ్య విస్తరణ అధికారి నాగభూషణం ఆధ్వర్యంలో గాంధీజి చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. అనంతరం గాంధీజి సేవలను గూర్చి పలువురు వక్తలు కొనిఆడారు. అనంతరం స్వీట్స్ పంపిణీ చేశారు.

## నేటి నుంచి దసరా ఉత్సవాలు

దువ్వూరు, అక్టోబర్ 02, ప్రభాతవార్త:
మండల కేంద్రమైన దువ్వూరులోని శ్రీ కన్యకా పరమేశ్వరి ఆలయం నందు నేటి నుంచి 13వ తేది వరకు దసరా ఉత్సవాలను నిర్వహిస్తున్నట్లు ఆర్యవైశ్య సంఘం సభ్యులు తెలిపారు. ఉత్సవాలలో భాగంగా నేడు 3వ తేదిన శ్రీ రాజరాజేశ్వరి దేవి అలంకారం, 4వ తేది అన్నపూర్ణా దేవి, 5న పార్వతి దేవి, 6వ తేది ధనలక్ష్మి దేవి, 7వ తేది శ్రీ లలితా దేవి, 8న మీనాక్షి దేవి, 9న సర్వతి దేవి అలాగే బిందసేవ, 10న మహిషాసుర మర్ధన దేవి అలంకారము, 11న గజలక్ష్మి దేవి, 12న విజయలక్ష్మి దేవి, 13న పవళింపు సేవ వసంతోత్సవం కార్యక్రమాలు ఉంటాయన్నారు. 12వ తేదిన విజయదశమి సంధర్భంగా గ్రామోత్సవం, అలాగే చిత్ర విచిత్ర బాణాసంచా, తొట్టి మెర్వని తదితర సాంస్కృతిక కార్యక్రమాలు ఏర్పాటుచేసినట్లు నిర్వాహకులు తెలిపారు. 7వ తేదిన తోట ఉత్సవంలో బాగంగా కన్యకా పరమేశ్వరి దేవస్థానం నుండి అమ్మవారు వనవిహారిని అలంకారంలో గంగా భవాని దేవాలయాన్ని సందర్శిస్తారన్నారు. కార్యక్రమాల్లో మండల ఆర్యవైశ్య సభ్యులు ప్రజలు పాల్గొనాలన్నారు.

## మహిళా ఖైదీలకు కంటి పరీక్షలు

ప్రొద్దుటూరు, అక్టోబర్ 02, ప్రభాతవార్త:
గాంధీ జయంతి మరియు లాల్ బహదూర్ శాస్త్రీ జయంతిన ఖైదీల సంక్షేమ దినోత్సవం సంధబ్బంగా జైళ్లలోని ఖైదీల సంక్షేమ దినోత్సవం సందర్భంగా జైళ్లలోని ఖైదీల ఆరోగ్యం గురించి స్వచ్ఛంద సేవా సంస్థలు పనిచేయడం అబినందనీయం అని జిల్లా కలెక్టర్ లోతేటి శివశంకర్ అన్నారు. మహిళా కారాగారంలో ఉన్న ఖైదీలకు వికసిత ఫౌండేషన్ ఆధ్వర్యంలో కంటి పరీక్షలు నిర్వహించి, కంటి లోపాలున్న ఖైదీలకు కంటి అద్దాలను అందించడం మంచి పరిణామం అని అన్నారు. అనంతరం ఫౌండేషన్ అధ్యక్షురాలు శూలం లక్ష్మిదేవిని కలెక్టర్ శివశంకర్ ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో శూలం ప్రసాద్, జూటూరు విజయ్‌కుమార్, డాక్టర్ నరసింహ, రవి, వసంత్ పాల్గొన్నారు.

## తాళ్లపాకలో అన్నమాచార్య విధ్యార్థుల స్వచ్ఛత కార్యక్రమం

రాజంపేట అర్బన్, అక్టోబర్ 02, ప్రభాతవార్త:
ప్రధాని పిలుపు మేరకు స్వచ్ఛత కార్యక్రమంలో భాగంగా అన్నమాచార్య యూనివర్సిటి ఎన్‌సీసీ క్యాడెట్‌లు బుధవారం స్వచ్ఛత కార్యక్రమాన్ని చేపట్టారు. పిచ్చి మొక్కలను, చెత్తచెదారాన్ని తొలగించారు. ఈ కార్యక్రమంలో ఎన్‌సీసీ సమన్వయకర్త నాగముని, కేర్‌టేకర్ దీప్తి, పీఈడి సైఫుల్లా పాల్గొన్నారు.

## రాజంపేటలో ఘణంగా గాంధీ జయంతి వేడుకలు

రాజంపేట అర్బన్, అక్టోబర్ 02, ప్రభాతవార్త:
గాంధీ జయంతి వేడుకలు రాజంపేట పట్టణంలో బుధవారం ఘణంగా జరిగాయి. స్థానిక చిన్న చావిడి వీధిలోని గాంధీ విగ్రహం వద్ద ఎమ్మెల్యే ఆకేపాటి అమర్‌నాథ్ రెడ్డి, పలువురు వైసీపీ నాయకులు పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు. అదేవిధంగా తెలుగుదేశం, జనసేన నేతలు డాక్టర్ సుధాకర్, గన్నే సుబ్బనర్సయ్య, టి.లక్ష్మినారాయణ, సంజీవరావు, అబూ బకర్, గీతాంజలి విద్యాసంస్థల అధినేత ఎస్వీరమణ, షామీర్‌బాష లతోపాటు బీజేపి అసెంబ్లీ ఇంచార్జ్ పోతుగుంట రమేష్‌నాయుడు తదితరులు పాల్గొన్నారు.

రోటరీ క్లబ్ ఆధ్వర్యంలో

## ఘనంగా గాంధీ జయంతి వేడుకలు

**జమ్మలమడుగు, అక్టోబరు 2, ప్రభాతవార్త:**



జమ్మలమడుగు పట్టణం పాత బస్టాండ్ సెంటర్‌లో ఉన్న గాంధీ మహాత్ముడికి గాంధీ జయంతి సందర్భంగా జమ్మలమడుగు రోటరీ క్లబ్ ఆధ్వర్యంలో పూలమాల వేసినట్లు రోటరీ క్లబ్ ప్రెసిడెంట్ నాగేశ్వరరెడ్డి మరియు ప్రధాన కార్యదర్శి శ్రీనివాసులు తెలిపారు. క్లబ్ ఆధ్వర్యంలో గాంధీ మహాత్మునికి ఘనంగా జయంతి వేడుకలు నిర్వహించారు. గాంధీ మహాత్ముడు సత్యం, ధర్మం, అహింసా వంటి పదాలను ఆయుధాలుగా మార్చుకొని గ్రామ స్వరాజ్యం స్థాపించారని రోటరీ క్లబ్ మెంబర్ మారెడ్డి వెంకట కృష్ణారెడ్డి తెలిపారు. గాంధీ మహాత్ముడు కలలు గన్న గ్రామ స్వరాజ్యం కోసం ప్రతి ఒక్కరూ గాంధీ బాటలో నడవాలన్నారు. ఈ కార్యక్రమంలో రోటరీ క్లబ్ సభ్యులు పార్థసారధి, సంజీవరాయుడు, శ్రీనివాసులు, రంగేశ్వరరెడ్డి, ఇతర ఉపాధ్యాయ బృందం సభ్యులు పాల్గొన్నారు.

## ఎల్ఐసీ కార్యాలయంలో జాతిపిత జయంతి మహోత్సవం



**జమ్మలమడుగు, అక్టోబరు 2, ప్రభాతవార్త:**

పట్టణంలోని భారతీయ జీవితబీమా సంస్థ (ఎల్ఐసీ) కార్యాలయ ఆవరణంలో బుధవారం ఉదయం బ్రాంచ్ మేనేజర్ కృష్ణారెడ్డి ఆధ్వర్యంలో లియాఫీ యూనియన్ నాయకుల అధ్యక్షతన ఘనంగా జాతిపిత మహాత్మ గాంధీ జయంతి ఉత్సవ వేడుకలు నిర్వహించారు. మొదటగా జాతిపిత చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళి అర్పించారు. కృష్ణారెడ్డి మాట్లాడుతూ భారత దేశ స్వాతంత్ర్యం సాధించడంలో జాతిపిత గాంధీ సేవలు చిరస్మరణీయమని కొనియాడారు. అనంతరం లియాఫీ బ్రాంచ్ సెక్రటరీ గురుశేఖర్ మాట్లాడుతూ 1964, అక్టోబరు 2న లియాఫీ ఆవిర్భావం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో ఎల్ఐసీ ఉద్యోగులు, లియాఫీ ట్రెజరర్ గోపాల్‌రెడ్డి, వైస్ ప్రెసిడెంట్ గంగనబోయిన రాధాకృష్ణ, యూనియన్ నాయకులు బేపారి మహ్మద్ మజహర్ అలీ, విశ్వేశ్వరయ్య, ఓం నమ:శివాయ, బి.రామ సుబ్బారెడ్డి, రామకృష్ణారెడ్డి, ఏజెంట్లు హరిత, దివ్య, బ్రాంచ్ అధికారులు పాల్గొన్నారు.

## విశాఖ ప్రైవేటీకరణ ఆపాలి

**జమ్మలమడుగు, అక్టోబరు 2, ప్రభాతవార్త:**



విశాఖ ఉక్కు ప్రైవేటీకరణ ఆపాలని కడప జిల్లాలో సెయిల్ ఆధ్వర్యంలో ఉక్కు పరిశ్రమ ఏర్పాటు చేయాలని జమ్మలమడుగు పట్టణ కేంద్రంలోని ఎన్‌జీవో కార్యాలయంలో విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా సీఐటీయూ జిల్లా ప్రధాన కార్యదర్శి మనోహర్ మాట్లాడుతూ కేంద్రంలో బీజేపీ అధికారంలోకి వచ్చి 3 దఫాలుగా అధికారంలోకి వచ్చిన విభజన హామీలు ఏమి అమలు చేయలేదన్నారు. విశాఖ ఉక్కు ఆంధ్రుల హక్కు అనే నినాదంతో నాడు 32 మంది ప్రాణ బలిదానంతో ఏర్పాటైన విశాఖ ఉక్కు ప్రతి ఆంధ్రుడు కాపాడుకోవాలన్నారు. కూటమి ప్రభుత్వం సెయిల్ ఆధ్వర్యంలో ఉక్కు పరిశ్రమ నిర్మించి అనేక మంది కార్మికులకు, నిరుద్యోగులకు ఉద్యోగ బాసటగా నిలవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సీఐటీయూ పట్టణ ప్రధాన కార్యదర్శి విజయ్, నాయకులు ఎ.వినయ్‌కుమార్ పాల్గొన్నారు.

## బాధితులకు మెరుగైన వైద్యం అందించాలి



**జమ్మలమడుగు, అక్టోబరు 2, ప్రభాతవార్త:**

కన్నెలూరులో, నేతాజి నగర్ కాలనీలలో కలుషిత నీరు తాగడం వలన దాదాపు 25 మంది వరకు అస్వస్థతకు గురై ఆసుపత్రిలో చికిత్స పొందడం జరిగిందని ఆసుపత్రుల్లో చికిత్స పొందుతున్న వారందరికి మెరుగైన వైద్యం అందించి కలుషిత నీరు రాకుండా సరైన చర్యలు అధికారులు చేపట్టాలని ఏపీ చేనేత కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు వీరనాల శివ నారాయణ, డీవైఎఫ్ఐ జిల్లా కార్యదర్శి వీరనాల శివకుమార్‌లు తెలిపారు. అధికారులు ఇటువంటి సంఘటనలు పునరావృతం కాకుండా చర్యలు చేపట్టాలని పట్టణంలో అన్ని డ్రైనేజీ కాలువలు, తాగునీరు పైపులైన్లను తనిఖీలు నిర్వహించాలని ఆసుపత్రులలో చికిత్స పొందుతున్న బాధితులకు మెరుగైన వైద్య సేవలు అందించాలని ప్రజా సంఘాలుగా డిమాండ్ చేస్తున్నామన్నారు.

## మత్యన్యకాపరమేశ్వరీ దేవి శరన్నవరాత్రి ప్రారంభం

**మైదుకూరు, అక్టోబర్ 02, ప్రభాతవార్త:**



మైదుకూరు పట్టణంలో అఖిలాండకోటి బ్రహ్మాండ నాయక ఆదిపరాశక్తి స్వరూపము వాసవి కన్యకా పరమేశ్వరి దేవి శరన్నవరాత్ర మహోత్సవములు అత్యంత వైభవముగా మన మైదుకూరు పట్టణమున జరుగుచున్నవి. గురువారం 03-10-2024వే తేదీ మొదలు ఆశ్వీయుజ ఏకాదశి 13-10-2024 ఆదివారం వరకు జరుగు శరన్నవరాత్రి మహోత్సవములను తిలకించి అమ్మవారి తీర్థ ప్రసాదములు స్వీకరించి తరింపగలరని మైదుకూరు ఆర్యవైశ్య సభ కోరారు. అంతేకాకుండా లోక కళ్యాణార్థం ప్రతి రోజు ఉదయం ధన్వంతరి హోమం, శ్రీ వాసవి మూల మంత్ర హోమం జరపబడునని తెలియజేశారు.

## మైదుకూరు క్రీడాకారులు ఇంటర్నేషనల్ టైక్వాండో పోటీలలో పథకాలు

**మైదుకూరు, అక్టోబర్ 2, ప్రభాతవార్త:**

ఓపెన్ ఇంటర్నేషనల్ టైక్వాండో పోటీలల్లో మైదుకూరు టైక్వాండో క్రీడాకారుల ప్రతిభతో పాటు పథకాలు సాధించారు. సెప్టెంబర్ 28వ తేదీన గోవాలో మపూస ఏరియాలో పెద్ద ఇండోర్ స్టేడియంలో జరిగిన ఇంటర్నేషనల్ టైక్వాండో పోటీలు జరిగాయి. ఈ టైక్వాండో పోటీల్లో మైదుకూరు నుంచి 7 మంది క్రీడాకారులు పాల్గొనడం జరిగింది. ఈ పోటీలల్లో(కటాస్)విభాగంలో ముగ్గురు పాల్గొన్నారు. ఎ.గౌతమ్ కుమార్(12) (ఫైట్ లో వెండి, కటాస్ లో రజితం), బి.భవిష్య తేజ(11) (ఫైట్ లో బంగారు, కటాస్ లో వెండి), యం.వి.శివ హర్ష (11) (ఫైట్ లో వెండి, కటాస్ లో రజితం)మరియు అండర్ 50 కేజీ విభాగం లో ముగ్గురు పాల్గొన్నారు. ఎస్.రేహన్ (12) (ఫైట్ లో వెండి, కటాస్ లో రజితం), షణ్ముఖ ఆచారి(13)(ఫైట్ లో బంగారు, కటాస్ లో వెండి)పి.హనీఫ్(18) (ఫైట్ లో వెండి, కటాస్ లో రజితం) మరియు అండర్ 56 కేజీ విభాగం లో. పి.నాగూర్(18) (ఫైట్ లో వెంటి, కటాస్ లో రజితం), సాధించారు. ఈ పోటీలల్లో మాస్టర్ ఎస్.జిలాపీ బాష, మరియు లేడి మాస్టర్ సాగిలి సాగర్ ఘాన్సీ మరియు సీనియర్ కోచ్ బి.వి.వెంకట బాలాజీ, కోచ్ పి.చంద్ర కాంత్ తదితరులు పాల్గొన్నారు.



## మహాత్మ గాంధీజీ మార్గం ఆదర్శం




**కడప కార్పొరేషన్, అక్టోబరు 2, ప్రభాతవార్త:**

మహాత్మ గాంధీ మార్గమే అందరికీ ఆదర్శ ప్రాయమైందని, ప్రతి ఒక్కరూ గాంధీ మార్గంలో పయనిస్తే శాంతి దేశంగా భారతదేశం మారుతుందని ఏపీ ఖురేషి కమిటీ సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు కడప మాజీ డిప్యూటీ మేయర్ బి.ఆరీఫుల్లా పేర్కొన్నారు. మహాత్మ గాంధీ 155వ జన్మదిన వేడుకలను ఖురేసి సంక్షేమ సంఘం కార్యాలయంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా బి.ఆరీఫుల్లా మాట్లాడుతూ అహింసా మార్గంలో పోరాటం చేసి దేశానికి స్వాతంత్ర్యం తెచ్చిన గొప్ప వ్యక్తి గాంధీ అని పేర్కొన్నారు. 1927లో హింస తలెత్తినప్పుడు దేశ ప్రజల ప్రాణాలకు ముప్పుగా మారుతుందని ఉద్యమాన్ని నిలిపివేశారు. అహింస శాంతియుత మార్గంలో ఉద్యమించే బ్రిటీష్ వారిని దేశం నుంచి తరిమి వేశారని, శాంతి అహింస పద్ధతిలోనే దేశానికి స్వాతంత్ర్యం తీసుకువచ్చారని చెప్పారు. ప్రతి ఒక్కరూ గాంధీ మార్గంలో పయనిస్తే శాంతికాముక దేశంగా భారతదేశం మారుతుందని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో షేక్ బాజీ, ఖదీర్, సొహెల్, నాని, జిన్నా నాయక్, సురేష్ నాయక్, అష్రఫ్, తదితరులు పాల్గొన్నారు.

## ఉపాధి ప్రణాళిక గ్రామసభ ఏర్పాటు




**సిద్దవటం, అక్టోబరు 2, ప్రభాతవార్త:**

మండల కేంద్రమైన సిద్దవటం వాల్మీకినగర్‌లో బుధవారం ఏపీవో నరసింహులు అధ్యక్షతన ఉపాధి హామీ పనుల గుర్తింపు గ్రామ సభ ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ ప్రతినిధి భవనాసి ఓబులయ్య ఇన్‌ఛార్జి మండల విస్తరణాధికారి ప్రసాద్‌రెడ్డి, ఫీల్డ్ అసిస్టెంట్ భారతి ఉపాధి హామీ కూలీలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఉపాధి హామీ ఏపీఓ నరసింహులు మాట్లాడుతూ కూలీలకు పనులు కల్పించడానికి గ్రామ సభ ఏర్పాటు చేశామని ఉపాధి హామీ కూలీలు పనులు కల్పించిన చోట పూడిక పనులు చేసేటప్పుడు మరియు బావి పనుల్లో నిర్దేశించిన లోతు, వెడల్పు ఉండాలని కూలీలకు తెలిపారు. 2025 మరియు 2026 సంవత్సరంలో భాగంగా ఉపాధి హామీ పనులు కల్పించడానికి అన్ని చర్యలు తీసుకున్నామని తెలిపారు. హౌసింగ్ బిల్డింగ్‌లు కట్టడాలు డిసెంబరు మాసం లోపు పూర్తి చేయాలని ఆయన సూచించారు.

## ఎక్సైజ్ పోలీసు స్టేషన్ ఆకస్మిక తనిఖీ

**సిద్దవటం, అక్టోబరు 2, ప్రభాతవార్త:**

మండల కేంద్రమైన సిద్దవటం ఎక్సైజ్ పోలీసు స్టేషన్‌ను బుధవారం కడప ఎక్సైజ్ సూపరింటెండెంట్ రవికుమార్ ఆకస్మిక తనిఖీ చేసి పలు రికార్డులు పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎక్సైజ్ పోలీసు స్టేషన్ పరిధిలోని అట్లూరు, సిద్దవటం, ఒంటిమిట్ట ప్రాంతాల్లో నాటు సారా, లిక్కర్, మత్తు పదార్థాలు వంటి అసాంఘిక కార్యక్రమాలు గ్రామాల్లో జరగకుండా నిఘా పెట్టాలని అక్రమ మద్యం విక్రయిస్తున్న వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని ఆయన సిబ్బందికి సూచించారు. మండల పరిధిలోని జ్యోతి, దేగనవారిపల్లె తదితర ప్రాంతాల్లో ఉన్న ప్రజలకు మత్తు పదార్థాలపై అవగాహన సదస్సులు నిర్వహించి వారికి తెలియజేయాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎక్సైజ్ సీఐ రాజశేఖర్, సిబ్బంది పాల్గొన్నారు.

## ప్రతి ఒక్కరు మహాత్మగాంధీజీ అడుగుజాడల్లో నడవాలి



**లక్కిరెడ్డిపల్లె, అక్టోబర్ 02, ప్రభాతవార్త :**

ప్రతి ఒక్కరూ జాతిపిత మహాత్మగాంధీజి అడుగుజాడల్లో నడవాలని అన్నమయ్య జిల్లా ఎంపిపిల సంఘం అధ్యక్షులు మద్దిరేవుల సుదర్శన్‌రెడ్డి పేర్కొన్నారు. బుధవారం స్థానిక ఎంపిపి నివాసంలో స్వాతంత్ర సమరయోధుడు మహాత్మగాంధీ 155వ జయంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా సుదర్శన్‌రెడ్డి మాట్లాడుతూ ఆంగ్లేయుల పాలన నుండి భారతదేశానికి స్వాతంత్ర్యం సాధించిన నాయకులలో జాతిపిత అగ్రగణ్యుడని కొనియాడారు. ఈ కార్యక్రమంలో మండల కో ఆప్షన్ సభ్యులు సయ్యద్ అమీర్, సర్పంచ్ వెంకటనారాయణరెడ్డి, జనార్థన్‌రెడ్డి, రమణయ్య, మాజీ చైర్మన్ నరసింహారెడ్డి, ఎంపిటిసి సుబ్బరాయుడు, ఉప సర్పంచ్ రాజారెడ్డి, మైనార్టీ నాయకులు చాన్‌బాషా, జాకీర్, మెంబర్ సైమన్, రవి ఆచారి, నాగేంద్ర బాబు, సభాపతి నాయుడు, గంగరాజు, అర్జహాన్ తదితరులు పాల్గొన్నారు.

## నేటి నుంచి దేవీ శరన్నవరాత్రులు

**లక్కిరెడ్డిపల్లె, అక్టోబర్ 02, ప్రభాతవార్త :**



మండల కేంద్రంలోని విశ్వ భారతి స్కూల్ సమీపంలో వెలసిన సర్వమంగళదేవీ సమేత రామలింగేశ్వరస్వామి ఆలయంలో నేడు గురువారం నుంచి 12వ తేదీ వరకు దేవీ శరన్నవరాత్రులు ఉత్సవాలు ఘనంగా జరగనున్నట్లు ఆలయ వ్యవస్థాపకులు ఓబులేశ్వరమ్మ, చంద్రశేఖర్‌రెడ్డి, ఆలయ ధర్మకర్తలు గొర్ల మోహన్‌రెడ్డి, గొర్ల భూదేవమ్మ, ఆలయ ప్రధాన అర్చకులు కొమ్మద్ది శ్రీహరిస్వామిలు తెలిపారు. ఈ సందరర్భంగా ఆలయ ప్రధాన అర్చకులు శ్రీహరిస్వామి మాట్లాడుతూ ప్రతి రోజూ అమ్మవారికి, అయ్యవారికి అభిషేకాలు, పూజలు, ప్రత్యేక అలంకరణలు, అలాగే ప్రతి రోజూ సాయంత్రం కుంకుమార్చన, మహామంగళ హారతి జరుగుతుందన్నారు. నేడు మొదటి రోజు అమ్మవారు శ్రీబాలా త్రిపుర సుందరీదేవి అలంకరణలో భక్తులకు దర్శనం ఇవ్వనున్నట్లు తెలిపారు. భక్తులు పూజా కార్యక్రమంలో పాల్గొని అమ్మవారి కృపకు పాత్రులు కాగలరని మనవి. ఈ కార్యక్రమంలో ఆలయ ఉత్సవ కమిటి సభ్యులు పాల్గొన్నారు.

## పరిసరాల పరిశుభ్రత ప్రతి ఒక్కరి బాధ్యత

**కడప వైద్యవిభాగం, అక్టోబరు 2, ప్రభాతవార్త:**



భారత ప్రభుత్వం క్రీడా మంత్రిత్వ శాఖ, నెహ్రూ యువ కేంద్రం కడప శాఖ మరియు కానాల సేవా ట్రస్ట్ సంయుక్త ఆధ్వర్యంలో సుభాష్ చంద్రబోస్ ఆవాస విద్యాలయ విద్యార్థులతో కలిసి స్వచ్ఛతాహి సేవా కార్యక్రమంలో భాగంగా కడప నగరంలోని రైతు బజార్ నందు పరిసర ప్రాంతాల్లో పిచ్చి మొక్కలను మరియు ప్లాస్టిక్ వ్యర్థాలను సేకరించి స్వచ్ఛ భారత్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా రైతు బజార్ ఎస్టేట్ మేనేజర్ సుధీర్ పాల్గొన్నారు. మహాత్మ గాంధీ కలలు గన్న స్వచ్ఛ భారతదేశాన్ని మనందరం త్వరలో చూడగలమన్నారు. ఈ కార్యక్రమంలో కానాల సేవా ట్రస్ట్ అధ్యక్షుడు కానాల ఈశ్వరయ్య, రైతు బజార్ సిబ్బంది, సుభాష్ చంద్రబోస్ ఆవాస విద్యాలయ విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా గాంధీ జయంతి వేడుకలు



**తంబళ్లపల్లె, అక్టోబరు 2, ప్రభాతవార్త:**

మండలంలో బుధవారం అధికారులు, ప్రజా ప్రతినిధులు మహాత్మ గాంధీ జయంతి వేడుకలను నిర్వహించారు. ఎంపీడీవో కార్యాలయంలో ఎంపీడీవో సురేంద్రనాథ్ గాంధీజీ చిత్రపటానికి పూజలు నిర్వహించి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా మండలంలోని 21 పంచాయతీలలో గాంధీ జయంతి పంచాయతీ కార్యదర్శులు, సర్పంచులు, ఉపాధి హామీ సిబ్బంది గ్రామ సభల ద్వారా ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పరసతోపు పంచాయతీ గ్రీన్ అంబాసిడర్ సుజాతను స్థానిక సర్పంచ్ పార్వతమ్మ, ఎంపీటీసీ సరోజమ్మ, కార్యదర్శి సోమశేఖర్, ఏఈఓ అంబేద్కర్‌లు ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ భర్త నారాయణరెడ్డి, ఈవోఆర్డీ దిలీప్‌కుమార్ నాయక్, ఏవో ఆనంద్ కుమార్, సీనియర్ అసిస్టెంట్ బాలకృష్ణ నాయక్, మండలంలోని సర్పంచులు, కార్యదర్శులు, ఎంపీటీసీలు, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

## మహాత్మగాంధీ 155 జయంతి వేడుకలు

**కడప వైద్యవిభాగం, అక్టోబరు 2, ప్రభాతవార్త:**



కడపలోని వైవీ స్ట్రీట్ వద్ద మహాత్మ గాంధీ విగ్రహానికి కాంగ్రెస్ పార్టీ, జిల్లా అధ్యక్షురాలు ఎన్‌డి విజయజ్యోతి, కడప నగర అధ్యక్షులు అఫ్జల్ ఖాన్‌లు పూలమాలలు వేసి వినతిపత్రం సమర్పించారు. అనంతరం వారు మాట్లాడుతూ కేంద్రంలో బీజేపీ నాడు బ్రిటీష్ వారు అనుసరించిన విభజన రాజకీయాలను మరలా బీజేపీ వారు దేశ ప్రజలపై అమలు చేస్తూ కుల, మత, ప్రాంతం అన్ని విధాలా దేశాన్ని విడదీస్తున్నారు. దీన్ని కాంగ్రెస్ పార్టీ ఈ నిరసన ద్వారా ఖండిస్తూ వ్యతిరేకిస్తూ ప్రజల్లోకి రాహుల్ గాంధీ ఐక్యత, ప్రేమ, సోదర భావ సందేశాన్ని ప్రజల్లోకి తీసుకెళ్లే ప్రయత్నం చేస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో యూత్ కాంగ్రెస్ రాష్ట్ర ఉపాధ్యక్షులు సుశీల్‌కుమార్, సీనియర్ కాంగ్రెస్ నాయకులు బండి జకరయ్య, ప్రముఖ సంఘ సేవకులు సలావుద్దీన్, మాజీ పీసీసీ ప్రధాన కార్యదర్శి అబ్దుల్ సత్తార్, సీనియర్ కాంగ్రెస్ నాయకులు వెంకట రమణారెడ్డి, మాజీ ఎస్సీ సెల్ రాష్ట్ర ఉపాధ్యక్షులు మల్లెం విజయభాస్కర్, కదిరి ప్రసాద్ గౌడ్, హరిప్రసాద్, మామిళ్ల బాబు, మామిళ్ల నరసింహులు, కుళ్లాయప్ప, గౌరీదేవి, పీడీ సంజయ్ కాంత, చెప్పలి పుల్లయ్య, అమిత్ తారీఖ్, కమల్ బాషా, జోహార్, బాబ్జీ, సుజాతరెడ్డి, సుబ్బారెడ్డి, సిరాజుద్దీన్, సురేష్, అలెక్స్, సంతోషమ్మ, గంగయ్య, మైనుద్దీన్, అబిద్ తదితరులు పాల్గొన్నారు.

## గాంధీకి నివాళులు అర్పించిన అమీర్‌బాబు

**కడప వైద్యవిభాగం, అక్టోబరు 2, ప్రభాతవార్త:**



కడప నగరంలోని వన్‌టౌన్ సర్కిల్‌లో ఉన్న గాంధీ విగ్రహానికి తెదేపా రాష్ట్ర ఉపాధ్యక్షులు వి.ఎస్.అమీర్‌బాబు పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. 1869 అక్టోబరు 2న గుజరాత్ పోర్బందర్‌లో పుట్టారని ఆయన స్వాతంత్ర్య కోసం ఆయన చేసిన త్యాగాలను, పోరాటాలను స్మరించుకున్నారు. ఈ కార్యక్రమంలో కడప నగర ఉపాధ్యక్షులు, 15వ డివిజన్ ఇన్‌ఛార్జి కొండా సుబ్బయ్య, ముస్లిం మైనార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి నాసర్ అలీ, ఐటీడీపీ డా.వరకుమార్ తదితరులు పాల్గొన్నారు.

## మహాత్ముని ఆశయాలను ఆదర్శంగా తీసుకోవాలి



**పీలేరు, అక్టోబరు 02 ప్రభాతవార్త:**

సమాజంలో ప్రతి పౌరుడు మహాత్ముని ఆశయాలను ఆదర్శంగా తీసుకోవాలని పీలేరు 11వ అదనపు జిల్లా జడ్జి మహేష్ తెలిపారు. మహాత్మాగాంధీ జయంతిని పురస్కరించుకుని బుధవారం న్యాయమూర్తి పీలేరు ఉప కారాగారాన్ని సందర్శించారు. ఈసందర్భంగా జరిగిన కార్యక్రమంలో న్యాయమూర్తి మాట్లాడుతూ ప్రతి పౌరుడై ఖైదీ జాతిపిత అడుగుజాడల్లో నడవాలని స్వాతంత్ర్య సమరయోదుల త్యాగాలను నేటి బాలలకు తెలియజేయాలన్నారు. మహాత్ముని జయంతిని పురస్కరించుకుని ఆయన సందేశాలు సూక్తులను కొనియాడారు. మహాత్ముని జయంతిని పురస్కరించుకుని ఆయన సందేశాలను సూక్తులను నేడు ప్రపంచ వ్యాప్తంగా ఎందరో గుర్తుకు చేసుకుంటున్నారని చెప్పారు. ఖైదీలలో పరివర్తన చాలా అవసరమని తెలియజేవారు. అనంతరం సబ్ జైలు సూపరింటెండెంట్ చంద్రశేఖర్, న్యాయవాధి షౌకత్‌అలీ, ఎస్సై బాలకష్ణ తదితరులు పాల్గొన్నారు.

## రాజ్యాలు గెలవాలంటే అహింసతో కూడా గెలవచ్చు

**పీలేరు, అక్టోబరు 02 ప్రభాతవార్త:**



మండలంలోని ముదుపుల వేముల పంచాయతీ సచివాలయంలో మహాత్మాగాంధీ జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈకార్యక్రమానికి ముఖ్య అతిధిగా పల్లవోలు హేమచంద్రారెడ్డి పాల్గొని మాట్లాడుతూ రాజ్యాలు గెలవాలంటే యుద్దాలు చేయనక్కర్లేదు అహింసతో కూడా గెలవచ్చునని నిరూపించిన మహనీయుడు మన జాతిపిత మహాత్మాగాంధీ అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో లాయర్ సీవి.రెడ్డి, తెదేపా మండల బీసీ అధ్యక్షులు అప్పస్వామి ముదుపులవేముల భాస్కర, సురేంద్ర, శంకర, ఆదినారాయణ తదితరులు పాల్గొన్నారు.

## ఆటో డ్రైవరు కుటుంబానికి ఆర్థికసాయం

**పీలేరు, అక్టోబరు 02 ప్రభాతవార్త:**

ఇటీవల తిరుపతిరోడ్డు మార్గంలో రోడ్డు ప్రమాదంలో మతిచెందిన ఆటోడ్రైవర్ చాన్‌బాషా మతిచెందడంతో ఆయన కుటుంబానికి బిస్మిల్లా ఆటోయూనియన్ తరఫున బుధవారం ఎస్సై బాలకష్ణ చేతులు మీదుగా వారి కుటుంబ సభ్యులకు రూ.10వేలు నగదు, మూడు మూటలు బియ్యం అందజేశారు. ఈ సందర్భంగా ఎస్సై మాట్లాడుతూ దాతలు సహకారం అభినందనీయమని కొనియాడారు. ఈకార్యక్రమంలో యూనియన్ అధ్యక్షులు బోదేషావలి, యూనియన్ లీగల్ అడ్వయిజర్ సదాశివకుమార్, యూనియన్ నాయకులు షఫీ, తదితరులు పాల్గొన్నారు.



## ఘనంగా గాంధీజయంతి వేడుకలు



**పీలేరు, అక్టోబరు 02 ప్రభాతవార్త:**

నియోజకవర్గంలోని ఆరు మండలాల్లో బుధవారం గాంధీ జయంతి వేడుకలను అన్ని ప్రభుత్వ కార్యాలయలాలలో ఘనంగా నిర్వహించారు. ఎంపీడీఓ కార్యాలయంలో, తహశీల్దారు కార్యాలయంలో పంచాయతీ కార్యాలయంలో గాంధీజీ చిత్రపటానికి పూలమాలవేసి ఆయనకు నివాళులు అర్పించారు. పండ్లు, స్వీట్లు పంచిపెట్టారు, ఈకార్యక్రమంలో తహశీల్దారు భీమేశ్వరరావు, తహశీల్దారు కార్యాలయ సిబ్బంది, పంచాయతీ కార్యాలయం వద్ద కార్యాలయ సిబ్బంది, పంచాయతీ కార్మికులు పాల్గొన్నారు. ఈకార్యక్రమంలో ఎంపీడీఓ సుధాకర, ఈఓఆర్డీ గఫూర్‌సాహెబ్, ఏపీఓ నాగారాజు, ఎంపీపీ ఈశ్వరమ్మ, సర్పంచి నాగలక్ష్మి, గీత, పవన్, ప్రతాప్, మల్లికార్జున తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా మహాత్మాగాంధీ జయంతి వేడుకలు

**పీలేరు, అక్టోబరు 02 ప్రభాతవార్త:**

మహాత్మాగాంధీ జయంతి సందర్భంగా బుధవారం లయన్సుక్లబ్ ఆధ్వర్యంలో స్థానిక ప్రభుత్వాసుపత్రి నందు రక్తదాన శిబిరం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ చంద్రశేఖర్ మాట్లాడుతూ లయన్సుక్లబ్ వారు అనేక సేవా కార్యక్రమాలు నిర్వహించారు. అందులో భాగంగా గాంధీజయంతి సందర్భంగా రక్తదాన శిబిరం వారి ఆధ్వర్యంలో ప్రభుత్వాసుపత్రి వారి సహకారంతో ఏర్పాటుచేశారన్నారు. ఈ కార్యక్రమంలో సూపరింటెండెంట్ చంద్రశేఖర్, మునాఫ్, లయన్సుక్లబ్ అధ్యక్షులు పామిడి మహేష్ గుప్తా, ఉపాధ్యక్షులు నాగబాలాజీ కార్యదర్శి విజయభాస్కర్‌రెడ్డి, కోశాధికారి చెంచయ్య, సభ్యులు అరవింద్, శ్రీనివాసులురెడ్డి, అశోక్, మహేష్, షరిడికలర్ ల్యాబ్ మధునాయుడు తదితరులు పాల్గొన్నారు.

సృజనాత్మకతను వెలికి తీసేందుకే

## క్రీడా, సాంస్కృతిక పోటీలు

**కడప వైద్యవిభాగం, అక్టోబరు 2, ప్రభాతవార్త:**



ఉపాధ్యాయులలో దాగి ఉన్న సృజనాత్మకతను వెలికి తీసేందుకు క్రీడా మరియు సాంస్కృతిక పోటీలు ఎంతగానో తోడ్పడతాయని ప్రముఖ వైద్యులు డా. ఎస్.ఓబుల్‌రెడ్డి పేర్కొన్నారు. యూటీఎఫ్ స్వర్ణోత్సవ వేడుకల సందర్భంగా కడప నగరంలోని అంధుల పాఠశాలలో యూటీఎఫ్ జిల్లా శాఖ ఆధ్వర్యంలో విభిన్న ప్రతిభావంతులైన దివ్యాంగులకు నిర్వహిస్తున్న క్రీడా, మరియు సాంస్కృతిక పోటీలను బుధవారం ఉదయం ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఓబుల్‌రెడ్డి మాట్లాడుతూ యూటీఎఫ్ స్వర్ణోత్సవ వేడుకలను పురస్కరించుకొని విభిన్న ప్రతిభావంతులైన దివ్యాంగ ఉపాధ్యాయులకు క్రీడా మరియు సాంస్కృతిక పోటీలు నిర్వహించడం అభినందనీయమన్నారు. ఈ పోటీల్లో ఎంతో ఉత్సాహంగా పాల్గొన్నారన్నారు. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ అంధుల పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఎబినేజర్, యూటీఎఫ్ జిల్లా ట్రెజరర్ నరసింహారావు, జిల్లా కార్యదర్శి ఎజాస్ అహ్మద్, రాష్ట్ర కౌన్సిల్ సభ్యురాలు రూతు ఆరోగ్యమేరీ, ఆడిట్ కమిటీ కన్వీనర్ ఎం.ప్రభాకర్, అంధ ఉపాధ్యాయ సంఘం జిల్లా అధ్యక్షుడు పార్థసారధి, స్టాఫ్ సెక్రటరీ రాజా, అంధ ఉపాధ్యాయుల సంఘం నాయకులు లక్ష్మణరావు, సుబ్బరాయుడు, కె.సుబ్బరాయుడ, భాస్కర్‌రెడ్డి, బాలయ్య, నాగరత్నమ్మ తదితరులు పాల్గొన్నారు.

## అస్వస్తతకు గురైన బాధితులకు అండగా...



**జమ్మలమడుగు, అక్టోబరు 2, ప్రభాతవార్త:**

జమ్మలమడుగు పట్టణంలోని నేతాజీ నగర్‌కు చెందిన 25 మంది కలుషిత తాగునీరు తాగడం వలన అస్వస్తతకు గురై ప్రభుత్వ, ప్రైవేటు ఆసుపత్రిలో చేరడంతో ఆ సమాచారం ఎమ్మెల్యే ఆదినారాయణరెడ్డికి తెలియడంతో ఆయన వెంటనే స్పందించి ఫోన్‌లో బాధితులతో మాట్లాడుతూ అండగా నిలుస్తామన్నారు. అలాగే కూటమి నాయకులు దేవగుడి యూత్ నాగేశ్వర్‌రెడ్డి బాధితులకు ధైర్యం చెప్పి అన్ని విధాలా ఆదుకుంటామని భరోసా కల్పించారు. మున్సిపల్ అధికారులను సైతం తాగునీరును వెంటనే పరీక్షలు చేయాలని ఎమ్మెల్యే ఆదేశించారు. ఈ కార్యక్రమంలో గోనా పురుషోత్తంరెడ్డి, జనసేన కోఆర్డినేటర్ నల్లంశెట్టి నాగార్జున, కౌన్సిలర్ శివారెడ్డి, డా.కిరణ్‌కుమార్, మిట్టీ శివ, ఎన్డీఏ కూటమి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఘనంగా మహాత్మగాంధీ 155వ జయంతి వేడుకలు

**కలికిరి, అక్టోబరు 2, ప్రభాతవార్త:**

కలికిరి మండలంలో బుధవారం జాతిపిత మహాత్మ గాంధీ 155వ జయంతి వేడుకలను మండలంలో అధికారులు, ప్రజా ప్రతినిధులు, ఘనంగా నిర్వహించారు. ఎంపీడీవో కార్యాలయంలో ఎంపీడీవో గంగయ్య ఆధ్వర్యంలో గాంధీ చిత్రపటానికి పూలమాల వేసి నివాళి అర్పించారు. తహసీల్దారు కార్యాలయంలో తహసీల్దారు మహేశ్వరీభాయ్ ఆధ్వర్యంలో గాంధీ చిత్రపటానికి పూజలు నిర్వహించి పూలమాలలు వేసి నివాళి అర్పించారు. పీఎస్‌లో సీఐ రెడ్డిశేఖర్ ఆధ్వ ర్యంలో అలాగే ట్రాన్స్‌కో ఏఈ కార్యాలయంలో ఏఈ ముజీబర్ రెహమాన్ ఆధ్వర్యంలో, కలికిరిపంచాయతీ కార్యాలచంలో కలికిరి ఇన్‌ఛార్జి సర్పంచ్ ఎల్లయ్య ఆధ్వర్యంలో మహాత్మగాంధీ జయంతి వేడుకలు నిర్వహించారు. మర్రికుంటపల్లెలో సర్పంచ్ ఎ.రెడ్డిరామ్ ఆధ్వర్యంలో మహాత్మగాంధీ జయంతి కార్యక్రమాలు నిర్వహించి మహాత్మ గాంధీ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళి అర్పించారు. పత్తేగడ పంచాయతీలో సర్పంచ్ రెడ్డమ్మ, మునోళ్లపల్లె పంచాయతీ సర్పంచ్ శశికళ, పల్లవోలులో సర్పంచ్ బీబీ ఆయేషా, అన్ని గ్రామ పంచాయతీలలో సర్పంచుల ఆధ్వర్యంలో మహాత్మగాంధీ జయంతి వేడుకలు జరిపి అనంతరం మండలంలోని 14 పంచాయతీల్లో స్థానిక సర్పంచుల అధ్యక్షతన గ్రామసభలు నిర్వహించి ప్రజలకు కావాల్సిన మౌలిక వసతులు గుర్తించి నమోదు చేసుకోవడం జరిగింది. ఏపీవో సుజాత పర్యవేక్షణలో ఉపాధి హామీ పథకంపై గ్రామ సభలు నిర్వహించి కూలీలకు, రైతులకు అవసరమైన పనులు గుర్తించారు. గ్రామ సభలలో ఎంపీడీవో గంగయ్య, ఏపీవో సుజాత, ఆయా పంచాయతీల సర్పంచులు, ఉపాధి హామీ టెక్నికల్ అసిస్టెంట్లు, సచివాలయ సిబ్బందిమర్రికుంటపల్లె పంచాయతీలో తెదేపా నాయకులు, వెంకటపతి, రెడ్డయ్య, చెన్నబసవ, మహేష్, నడింపల్లి శంకర్, రామిరెడ్డి, శ్రీనివాసులు, సుధాకర్, వెంకటరమణ, వెంకటరమణారెడ్డి, వార్డు మెంబర్లు రంగారెడ్డి, మర్రికుంటపల్లె పంచాయతీ ఉపసర్పంచ్ నాగమునెమ్మ, కొత్త హరిజనవాడ రెడ్డయ్య, నరసప్ప, మణి, పంచాయతీ కార్యదర్శులు గాయత్రి, మహేశ్వరి, గోవర్ధన్, తిమ్మారెడ్డి పలువురు పాల్గొన్నారు.



## భర్త ఆస్తిలో భార్యకు సమాన హక్కు (గృహిణి అయినప్పటికీ)

**మద్రాసు హైకోర్టు కీలక తీర్పు**

**బద్వేలు లీగల్, అక్టోబరు 02 ప్రభాతవార్త :**
భర్త సంపాదించిన ఆస్తిపాస్తులలో భార్యకు సమాన హక్కు, వాటా ఉంటాయని మద్రాసు హైకోర్టు కీలక తీర్పును వెలువరించింది. భర్త 8 గంటలు లేదా 9 గంటలు పని చేస్తే భార్య 24 గంటలూ తన బాధ్యతలు నిర్వర్తిస్తున్నదని, భార్య ఇంటిని చక్కదిద్దుకోవడం వల్లే భర్త ఒత్తిడి లేకుండా బయటికి వెళ్ళి పని చేయగలుగుతూ ఉన్నాడని, ఆస్తుల సంపాదనలో గృహిణిగా భార్య భాగస్వామ్యాన్ని గుర్తించే చట్టాలేమీ లేకపోయినా భార్యల యొక్క పాత్రను కోర్టులు గుర్తించవచ్చని మద్రాసు హైకోర్టు న్యాయమూర్తి స్పష్టం చేశారు. భర్త సంపాదనలో భార్యకు పరోక్ష భాగస్వామ్యం ఉంటుందని, ఇంటిని చక్కదిద్దడం, కుటుంబ బాధ్యతలు చూసుకోవడం, పిల్లలను కనడం, వారి బాగోగులు చూసుకోవడం, ఇంట్లో ఆర్థిక వ్యవహారాలు చూస్తూ గృహిణిగా ఉన్న భార్య ఎన్నో విధులు నిర్వర్తిస్తుందని కోర్టు గుర్తు చేసింది (కన్నయన్ నాయుడు అండ్ అదర్స్ వర్సెస్ కమ్సుల్ అమ్మాల్ అండ్ అదర్స్ (ఎస్ఏ నెం.59 ఆఫ్ 2016 అండ్ క్రాస్ అబ్జక్షన్ నెం.26 ఆఫ్ 2017) వ్యాజ్యములో హైకోర్టు ఈ మేరకు తీర్పును వెలువరించింది. ఒక ఆస్తి వివాదానికి సంబంధించిన కేసులో మద్రాసు హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ కృష్ణన్ రామస్వామి ఈ తీర్పును వెలువరించారు. భర్త బయటికి వెళుతూ చేసే 8-9 గంటల ఉద్యోగం కంటే ఇంట్లో భార్య చేసే పని ఏమాత్రం తక్కువ కాదని న్యాయమూర్తి వ్యాఖ్యానించారు. ఈ కేసులోని జంటకు 1965 లో వివాహం జరిగినది. తాను విదేశాలలో పనిచేసి సంపాదించిన సొమ్ముతో తన పేరున కొనుగోలు చేసిన ఆస్తిని స్వంతం చేసుకోవడానికి తన భార్య ప్రయత్నిస్తోందని ఆరోపిస్తూ 2002 లో భర్త కన్నయన్ నాయుడు ఇంజక్షన్ దావా వేశారు. ఈ విషయమై ఆమె మరో వ్యక్తి సహాయం పొందుతోందని, ఆమె ప్రవర్తన కూడా సరిగా లేదని ఆరోపించాడు. మరో వైపు తన భర్త దూరంగా ఉన్నపుడు తాను కుటుంబాన్ని చూసుకున్నానని, ఉద్యోగ అవకాశాలను కూడా వదులుకున్నానని, అందు వల్ల ఆస్తిలో తనకు సమాన వాటా కావాలని భార్య వాదించారు. అంతేగాక భర్త విదేశాలకు వెళ్ళడానికి తన పెద్దలు ఇచ్చిన ఆస్తులను కూడా అమ్మి డబ్బు సమకూర్చానని, బట్టలు కుడుతూ, ట్యూషన్లు చెబుతూ డబ్బు సంపాదించానని, భర్త కొనుగోలు చేసిన ఆస్తులలో తన భాగస్వామ్యం కూడా ఉందని ఆమె వాదించారు. ఈ కేసులో విచారణ న్యాయస్థానం మాత్రం కన్నయ్య నాయుడుకి అనుకూలంగా ఉత్తర్వులివ్వగా దానిలోని కొన్ని అంశాలను అప్పీలు కోర్టు కొట్టివేసింది. కాగా కన్నయ్య నాయుడు మృతి తరువాత వారసులుగా ఆయన పిల్లలు హైకోర్టులో రెండవ అప్పీలు దాఖలు చేశారు. మరో వైపు అప్పీలు కోర్టు తీర్పులోని కొన్ని అంశాలపై అభ్యంతరాలు వ్యక్తం చేస్తూ భార్య కూడా హైకోర్టులో పిటీషన్ వేశారు. భర్తతో సమానంగా భార్య నేరుగా సంపాదించకపోయినా పరోక్షంగా ఆమె భాగస్వామ్యం చాలా ఉంటుందని, ఉద్యోగం కోసం, పని కోసం బయటికి వెళ్ళే భర్తకు ఏలాంటి ఇబ్బంది కలగకుండా ఇంటిని, పిల్లలను భార్య చూసుకుంటుందని, కుటుంబ నిర్వహణకు కావాల్సిన అన్ని విషయాలను చూసుకుంటుందని కోర్టు తెలిపింది. కుటుంబ పోషణ కోసం ఆమె తన కలలను కూడా త్యాగం చేస్తుందంటూ ఇల్లాలి పాత్రను కోర్టు వివరించింది. ఈ పనులన్నీ భార్య చేయడం వల్లే భర్త ఒత్తిడి లేకుండా పనిచేస్తూ సంపాదిస్తున్నాడని, అందుకే భర్త సంపాదించిన ఆస్తిలో వాటా తీసుకునే అధికారం ఆమెకు ఉంటుందని జస్టిస్ కృష్ణన్ రామస్వామి పేర్కొన్నారు.

## స్వచ్ఛ భారత్‌లో పాల్గొన్న జడ్జి వై.జె.పద్మశ్రీ






**బద్వేలు లీగల్, అక్టోబరు 02 ప్రభాతవార్త :**
భారత ప్రభుత్వం అత్యంత ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిన స్వచ్ఛ భారత్ దివస్ కార్యక్రమంలో భాగంగాను, గాంధీ జయంతి 155 సంవత్సరములు పూర్తి చేసుకున్న సందర్భంగాను మరియు ఖైదీల సంక్షేమ దినోత్సవం పురస్కరించుకొని బద్వేలు న్యాయ సేవాధికార సంస్థ ఛైర్ పర్సన్ మరియు బద్వేలు సీనియర్ సివిల్ జడ్జి వై.జె.పద్మశ్రీ మరియు కోర్టు సిబ్బంది బద్వేలు బార్ అసోసియేషన్ న్యాయవాదులు డా॥ నాగభూషణం డిగ్రీ కళాశాల యాజమాన్యం, ఎన్‌సిసి విద్యార్థులు, మున్సిపల్ కార్యాలయ సిబ్బంది మరియు మున్సిపల్ కమీషనర్ కలిసి బద్వేలు నందలి న్యాయస్థాన ప్రాంగణంలో స్వచ్ఛ భారత్ దివస్ కార్యక్రమాన్ని దిగ్విజయంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో న్యాయమూర్తి పరిసరాల పరిశుభ్రత, కక్షిదారుల మధ్య శాంతియుత సహ జీవనము, ఓర్పు ఉండాలని, నేరపూరిత మనస్తత్వానికి స్వస్తి పలకాలని, వ్యాజ్యములు సత్వర పరిష్కారానికి జాతీయ లోక్ అదాలత్‌లను వినియోగించుకోవాలని మరియు పరిసరాలను కేవలము సంబంధిత శాఖకు చెందిన అధికారులేగాక మిగతా సామాన్య ప్రజలు కూడా తమ వంతు పాటుపడి పరిసరాల పరిశుభ్రతకు బాధ్యత వహించి ప్రకృతి శోభకు మార్గదర్శకులవ్వాలని ప్రసంగిస్తూనే మున్సిపల్ కార్యాలయ సిబ్బంది బెస్ట్ హెల్త్ క్లీనింగ్ వర్కర్లు మరియు కోర్టు మసాల్చీలు చేసిన సేవలను గుర్తిస్తూ వారిని అభినందిస్తూ పూలమాలలతో సన్మానించడం జరిగినది. ఈ కార్యక్రమంలో అన్ని సచివాలయ శానిటేషన్ మరియు ఎన్విరాన్‌మెంటల్ కార్యదర్శులు, మున్సిపల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు. అంతే కాకుండా బద్వేలు సబ్ జైలును సందర్శించి అక్కడ ఖైదీలను పరామర్శించి వారికి న్యాయ విజ్ఞాన సదస్సు ద్వారా భావి తరాలకు ఉపయోగపడే అనేక అంశాలను హితవు పలికి వారి మానసిక ఉల్లాసానికి మార్గం సుగమం చేస్తూ భవిష్యత్తులో సత్ప్రవర్తన కలిగి జీవించాలని ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో సబ్ జైలు సిబ్బంది మరియు వైద్యులు పాల్గొని ఈ కార్యక్రమాన్ని జయప్రదం చేశారు.

## మహాత్ముడి జయంతి.. కందుల విద్యాసంస్థల ఘన నివాళి



**కడప ఎడ్యుకేషన్, అక్టోబరు 2, ప్రభాతవార్త ః**
జాతిపిత మహాత్మాగాంధీ 155వ జయంతి సందర్భంగా కడప నగరంలోని ఐటీఐ సర్కిల్ వద్ద ఉన్న గాంధీ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. కెఎస్ఆర్ఎం ప్రిన్సిపల్ డాక్టర్ వివిఎస్ మూర్తి మాట్లాడుతూ ప్రేమే ఆయన ఆయుధం, అహింస ఆయన శాసనం, సత్యమే సర్వస్వమని బ్రిటిష్ పాలకుల కబంధ హస్తాల నుండి దేశాన్ని విముక్తి చేసేందుకు మన జాతిపిత దేశభక్తి స్ఫూర్తి రగిలించే ఆయన ఆశయాలు చాలా గొప్పవన్నారు. ఆయన జీవిత చరిత్ర, రాజనీతి శాస్త్రం ద్వారా విద్యార్థులు స్ఫూర్తి పొందాలన్నారు. అనంతరం ఈ కార్యక్రమంలో అడ్మినిస్ట్రేటివ్ మేనేజరు ప్రేమ్‌కుమార్, వివిధ విభాగాధిపతులు, ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం అధికారి సురేష్‌బాబు, ఎలక్ట్రికల్ ఇంజినీరింగ్ ప్రొఫెసర్ కె.రామ్మోహన్‌రెడ్డి, కల్చరల్ క్లబ్ ఇన్‌ఛార్జి వీరశంకర్, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## వైవీయూలో మహాత్ముడికి ఘన నివాళి

**-విద్యార్థుల మానవహారం.. ప్లాస్టిక్ సేకరణ**

**వైవీయూ, అక్టోబర్ 02, ప్రభాతవార్త:**
యోగి వేమన విశ్వవిద్యాలయంలో మహాత్మగాంధీకి ఘన నివాళలు అర్పించారు. వైవీయూ ప్రాంగణంలోని స్వచ్ఛభారత్ వేదికపై బుధవారం మహాత్ముడి చిత్రపటానికి వీసీ ఆచార్య కె. కృష్ణారెడ్డి, ప్రిన్సిపల్ ఆచార్య ఎస్. రఘునాథరెడ్డి, ఎన్ఎస్ఎస్ సమన్వయకర్త డాక్టర్ వెంకట్రామరెడ్డి, విద్యార్థులు ఎన్ఎస్ఎస్ పీవోలు, వాలంటీర్లు పూలమాలలు వేసి అంజలి ఘటించారు. ఈ సందర్భంగా వీసీ మాట్లాడుతూ శాంతి అసింసా మార్గాలుగా గాంధీ పోరాడిన తీరు స్ఫూర్తిదాయకమన్నారు. ఆయన మార్గాన్ని అందరు అనుసరించాలన్నారు. అసింసా అనే బలమైన ఆయుధంతో తెల్లదొరలను భారతదేశం నుండి వెళ్లగొట్టడంలో క్రీయశీలక భూమిక పోషించారని తెలిపారు. భారతీయులందరిని ఏకతాటిపైకి తెచ్చి స్వాతంత్ర స్ఫూర్తిని రగిలించారన్నారు. స్వచ్ఛతా హి సేవా కార్యక్రమంలో భాగంగా పక్షం రోజులుగా విశ్వవిద్యాలయ ఎన్ఎస్ఎస్ చేస్తున్న సేవా కార్యక్రమాలు బాగున్నాయంటూ ప్రిన్సిపల్ ఆచార్య ఎస్. రఘునాథరెడ్డి ప్రశంసించారు. బాలికల వసతి గృహం వద్ద ఎన్ఎస్ఎస్ పివో డాక్టర్ శ్రీధర్‌రెడ్డి, విద్యార్థులు చేత స్వచ్ఛత ప్రతిజ్ఞ చేశారు. ప్లాస్టిక్‌ను సేకరించారు. ఇంకా ఈ కార్యక్రమంలో అధ్యాపకులు డాక్టర్ రాజగోపాల్‌రెడ్డి, వలంటీర్లు పాల్గొన్నారు.




## విశ్వహిందూ పరిషత్ ఆధ్వర్యంలో భారీ ర్యాలీ



**బద్వేలు అర్బన్, అక్టోబర్ 02 (ప్రభాతవార్త ):**
విశ్వహిందూ పరిషత్ మరియు హిందూ సంఘాల ఆధ్వర్యంలో హిందువుల ఆరాధ్యదైవం శ్రీ వేంకటేశ్వర స్వామికి ఎంతో ప్రీతికరంగా అందించే పవిత్రమైన శ్రీవారి లడ్డూ ప్రసాదంలో జంతువుల కొవ్వును కలిపి అపచారం చేయడాన్ని నిరసిస్తూ బుధవారం భారీ ర్యాలీ నిర్వహించారు. ఈ ర్యాలీలో పట్టణంలోని నెల్లూరు రోడ్డు శ్రీదేవి, భూదేవి సమేత వేంకటేశ్వర స్వామి ఆలయంలో స్వామివారికి పూజలు చేసిన అనంతరం ఆలయం నుండి సిద్దవటం రోడ్డు, మైదుకూరు రోడ్డు, అనంతరం పోరుమామిళ్ల రోడ్డుకు చేరుకుని ఆర్డీవో కార్యాలయం వరకు నిరసన ర్యాలీ చేపట్టారు. శ్రీవారి లడ్డూను కల్తీచేసి అపవిత్రం చేసిన వారిని న్యాయస్థానాలు, ప్రభుత్వంకఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు. టీటీడీలో రాజకయాలకు తావులేకుండా చేయాలని, అన్యమత ఉద్యోగులనువెంటనే ఉద్యోగం నుంచి తొలగించాలని, దేవాలయాల వాణిజ్య సముదాయాలలోని దుకాణాలు, కాంట్రాక్ట్ పనులు హిందువులకే ఇవ్వాలని డిమాండ్ చేశారు. అలాగే దేవాలయాల భూములు అన్యాక్రాంతం కాకుండా పటిష్టమైన చట్టం తేవాలని కోరారు. 3వ తేది సబ్ కలెక్టర్‌కు వినతిపత్రం అందజేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ కూటమి అభ్యర్థి బొజ్జ రోశన్న, టీడీపీ సీనియర్ నాయకులు కొంకుల రాంబాబు, బలిజ సేవాసంఘం అధ్యక్షులు దద్దం వెంకటేశ్వర్లు, ఆర్యవైశ్యవర్తకసంఘం అధ్యక్షులు కుప్పం వెంకటసుబ్బారావు, బదేవ్లఉ అబివృద్ధి కమిటి అధ్యక్షులు నానబాల వెంకటేశ్వర్లు, బలిజసేవాసంఘం మరియు జనసేన నాయకులు సింగసాని విజయ్‌కుమార్ (బుజ్జి), తుడిమెళ్ల మురళి, కొర్రపాటి సురేంద్ర, సింగంశెట్టి వెంకటసుబ్బయ్య, పెరుగువెంకటయ్య, పెద్ది సుధాకర్, బాసికాల శ్రీనివాసులు, ముప్వా నరసింహులు, వెంగయ్య, పండుగాయల రమణయ్య, ఎల్ఐసీ సుబ్బారావు, పాప్పుదిప్పు శివరామిరెడ్డి, విశ్వ హిందూ పరిషత్ నాయకులు రామకోటి రాజు, సాకి ఈశ్వరయ్య, అక్కి సంజీవరెడ్డి, అక్కి రాజశేఖర్‌రెడ్డి, కొండపల్లి వెంకట సుభాష్‌కుమార్, పి. శ్రీనివాసులు, వేణుగోపాల్‌రెడ్డి, పత్తిపాటి నరసింహ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

## ఆలయాలకు ధార్మిక సంస్థలకు అప్పగించాలి



**రాజంపేట అర్బన్, అక్టోబర్ 02, ప్రభాతవార్త:**
రాష్ట్ర ప్రభుత్వ ఆధీనంలో ఉన్న దేవాలయాలను హిందూ ధార్మిక సంఘాలకు అప్పజెప్పి, దేవదాయ ధర్మదాయ శాఖను పూర్తిగా రద్దు చేయాలని విశ్వహిందూ పరిషత్ డిమాండ్ చేసింది. బుధవారం తిరుమల మహా ప్రసాదమైన లడ్డు కల్తీ జరిగిన నేపథ్యంలో దేవాలయాల స్వయం ప్రతిపత్తి విశయమై విశ్వహిందూ పరిషత్ బుధవారం రాజంపేట పట్టణంలో మహా ర్యాలీ నిర్వహించింది. స్థానిక రోడ్లు భవణాల శాఖ అతిధి గృహం నుంచి ప్రారంభమై మార్కెట్, పాత బస్టాండ్ మీదుగా రైల్వేస్టేషన్ రోడ్డులోని సబ్ కలెక్టర్ కార్యాలయం వరకు సాగింది. సబ్ కలెక్టర్ కార్యాలయం వద్ద విహెచ్‌పీ నాయకులు నినాదాలు చేస్తూ బైఠాయించారు. ఈ సంధబ్బంగా విశ్వహిందూ పరిషత్ దక్షిణాంధ్ర ప్రాంత కార్యదర్శి కాకర్ల రాముడు, శ్రీనివాసులు నాయుడు, పోకల ప్రభాకర్, రెడ్డయ్య రాజు, సుధాకర్ బాబు, పెంచల్ రెడ్డి, భానే మూర్తి శర్మ, సాయి లోకేష్, పోతుగంట రమేష్ నాయుడు, నాగేశ్వర రావు, గీతాంజలి వెంకటరమణ, తదితర నేతలు మాట్లాడుతూ రాష్ట్రవ్యాప్తంగా దేవాలయాలలో పనిచేస్తున్న అన్యమతస్థులైన ఉద్యోగులను తక్షణం తొలగించాలని కోరారు. తిరుమల మహా ప్రసాదమైన లడ్డు విశయంలో కల్తీ చేసిన ఘటనలో నిందితులను గుర్తించి, కఠినంగా శిక్షించాలని తిరుమల ప్రాధాన్యతను కాపాడాలని వారు డిమాండ్ చేశారు. దేవాలయాల పాలక మండళ్లలో అన్యమతస్థులను, రాజకీయ నాయకులను సభ్యులుగా నియమించారని, ధార్మిక సంస్థలను అందులో సంఘ సభ్యులను మాత్రమే పాలకమండళ్లలో నియమించాలని పూర్తిగా దేవాలయాలను ప్రభుత్వ ఆధీనం నుండి తప్పించి ధార్మిక సంస్థలకే అప్పజెప్పాలని వారు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా సత్సంగ్ ప్రముఖ్ లక్ష్మి నారాయణ, వై.జయసింహ స్వామి, తుంగా వెంకటరమణారెడ్డి, ఏ.ఆంజనేయ రెడ్డి, కే.వీరారెడ్డి, చీనేపల్లి చంగయ్య, టిడిపి మహిళా నేతలు అనసూయ, డి.వాణి, పట్టుపోగుట ఆదినారాయణ, వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన దేవాలయాల పాలక మండలి సభ్యులు, భారతీయ జనతా పార్టీ, భజరంగ్ దళ్, రాష్ట్ర స్వయంసేవక్ సంఘ్ కార్యకర్తలు, వివిధ ధార్మిక సంఘాల సభ్యులు, విశ్వహిందూ పరిషత్తు మహిళా కార్యకర్తలు పెద్దఎత్తున పాల్గొన్నారు.

## కురవంకలో రూ.10లక్షలతో బ్రిడ్జి నిర్మాణం

**సర్పంచ్ చలపతి**

**మదనపల్లె, అక్టోబర్ 2 ప్రభాతవార్త :**
రూరల్ మండలంలోని కురవంక గ్రామ పంచాయతీలో నూతన బ్రిడ్జి నిర్మాణానికి రూ.10లక్షలతో సర్పంచ్ పసుపులేటి చలపతి భూమిపూజ చేసి నిర్మాణ పనులు ప్రారంభించారు. గాంధీ జయంతి సందర్భంగా తొలుత గ్రామ సచివాలయంలో గ్రామ సభ నిర్వహించి గాంధీ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం పారిశుద్ధ్య కార్మికులను ఘనంగా సన్మానించారు. అనంతరం కురవంకలో ఎన్నో ఏళ్ళుగా బ్రిడ్జి లేక ఇబ్బందులు పడుతున్న గ్రామ ప్రజలకు సర్పంచ్ కృషితో నిర్మాణ పనులు ప్రారంభించారు. తొలుత సర్పంచ్‌ను ఉపసర్పంచ్ భారతి, వార్డు సభ్యులు శాలువతో సన్మానించారు. ఈసందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ కురవంలో మౌళిక వసతుల కల్పనకు పెద్దపీత వేస్తానన్నారు. ప్రజల సంక్షేమమే లక్ష్యంగా పనిచేస్తామన్నారు. ఉప సర్పంచ్, వార్డు సభ్యులు, అధికారుల సహకారం మరువలేనివన్నారు. బ్రిడ్జి నిర్మాణానికి భూమిపూజ చేయడం పట్ల గ్రామ ప్రజలు సర్పంచ్‌ను అభినందించారు. ప్రజలకు నిరంతరం అందుబాటులో ఉండి సర్పంచ్ చేస్తున్న సేవలను ప్రజలు కొనియాడారు. ఈ కార్యక్రమంలో సెక్రటరీ శబానా, నాయకులు బోయపాటి మురళీనాయుడు, హరిబాబాయ్, మోహన్‌రెడ్డి, కోవైట్ మాదవరెడ్డి, బివైఎస్ పునిత్, బుల్లెట్ షఫి, కురవంక సూరి, వార్డుసభ్యులు నాగరాజు, లోకేష్, క్రిష్ణమూర్తి, మున్నీబేగంలు పాల్గొన్నారు.



బ్రిడ్జి నిర్మాణానికిభూమిపూజ చేస్తున్న దృశ్యం

## జయజయహే మహిషాసుర మర్ధిని

**- నేటి నుండి పులివెందులలో దసరా ఉత్సవాలు**

**పులివెందుల, అక్టోబరు 2, ప్రభాతవార్త ః**
నిమిషాలు గంటలై.. గంటలై వారాలై.. వారాలు నెలలై.. ఇది కాలం పూర్తయ్యేసరికి దసరా రానే వచ్చింది. దసరా వచ్చిందంటే ఒకటే సరదా.. జాతీయస్థాయిలో జరుపుకునే వేడుకలలో దసరా ఒకటి. ఈ వేడుకలకు ఘనమైన చరిత్ర ఉంది. ప్రభుత్వం కూడా దసరా సెలవులు ప్రకటించడంతో ఇతర ప్రాంతాలలో ఉన్న ఉద్యోగ, ఉపాధ్యాయ, కార్మికులు, విద్యార్థులు, వ్యాపారులు ఇప్పటికే వారి వారి స్వగ్రామాలకు చేరుకున్నారు. ఈ నేపథ్యంలో పులివెందుల పట్టణంలో ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో దసరా వేడుకలను నిర్వహించేందుకు అన్ని ఏర్పాట్లు పూర్తిచేశారు. గురువారం నుండి ప్రారంభమయ్యే ఈ దసరా ఉత్సవాలు ఈనెల 12వ తేదీతో ముగియనున్నాయి. పులివెందులలోని



అమ్మవారిశాలలో దసరా ఉత్సవాలు ఘనంగా నిర్వహించేందుకు ఏర్పాట్లు పూర్తిచేశారు. అమ్మవారు ఒక్కొక్క రోజు ఒక్కొక్క అలంకారం చొప్పున భక్తులకు దర్శనం ఇవ్వనున్నారు. గురువారం చాలాత్రిపుర సుందరీదేవి, 4న శ్రీదేవి, 5న అర్థనారీశ్వరి, 6న గాయత్రిదేవి, 7న వనవిహారినిదేవి (తోటోత్సవం), 8న అన్నపూర్ణాదేవి, 9న సరస్వతిదేవి, 10న మహిషాసురమర్దిని, 11న గజలక్ష్మిదేవి, 12న విజయలక్ష్మీదేవి, అలాగే చివరిరోజు 13న వాసవి కన్యకా పరమేశ్వరిదేవి అలంకారంలో అమ్మవారు భక్తులకు దర్శనమివ్వనున్నారు. ఇదే రోజు వసంతాలు, పాన్పుసేవతో ఈ ఉత్సవాలు ముగియనున్నట్లు ఆర్యవైశ్య సంఘం, దసరా ఉత్సవ కమిటి, వాసవిక్లబ్ ఇంటర్నేషనల్, వనితక్లబ్, వాసవి ఫంక్షన్ హాల్ కమిటి, ఆర్యవైశ్య వైకుంఠ సేవా కమిటి సభ్యులు వెల్లడించారు. అంబూరు సౌందర్యరాజన్ నేతృత్వంలో అమ్మవారికి ప్రత్యేక అలంకరణలు చేస్తారని తెలిపారు. ప్రధాన అర్చకులు శంకరయోగి నవీన్‌కుమార్ శర్మ ఆధ్వర్యంలో నిర్వహించే ఈ ఉత్సవాలను విజయవంతం చేయాలని వారు కోరారు.

## ప్రజా సమస్యల పరిష్కారమే ప్రభుత్వ ధ్యేయం

**- మంత్రి మండిపల్లి రాంప్రసాద్‌రెడ్డి**



**గాలివీడు, అక్టోబర్ 2(ప్రభాతవార్త):**
ప్రజా సమస్యల పరిష్కారమే ప్రభుత్వ ధ్యేయమని రాష్ట్ర రవాణా క్రీడా యువజన శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్‌రెడ్డి పేర్కొన్నారు. బుధవారం ఆయన మండల కేంద్రంలోని ఓ ప్రైవేట్ కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. అనంతరం ప్రజావేదికను నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రజలకు ఇచ్చిన హామీ మేరకు వివిధ రకాల పథకాలను అమలు చేయడం జరుగుతుందని తెలిపారు. ప్రభుత్వం ఏర్పడిన మొదటి నెల నుంచి పింఛన్లను పెంచి ఇచ్చిన ఘనత చంద్రబాబుదేనని కొనియాడారు. దీపావళి నుంచి మహిళలకు ఉచిత వంటగ్యాస్ సిలిండర్లను పంపిణీ చేయడం జరుగుతుందన్నారు. ఈ పాటికి రాష్ట్ర వ్యాప్తంగా 100 పైగా అన్న క్యాంటీన్లను ప్రారంభించి పేదవారి ఆకలిని ప్రభుత్వం తీరుస్తున్నదని గుర్తుకు చేశారు. నిరుద్యోగులకు డీఎస్సీ ద్వారా ఉద్యోగ అవకాశాలు కల్పించడానికి చర్యలు తీసుకోవడం జరిగిందని తెలిపారు. అనంతరం ప్రజల నుండి వినతులను స్వీకరించారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ లక్ష్మీప్రసాద్‌రెడ్డి, పూలికుంట సర్పంచ్ పార్థసారథిరెడ్డి, మాజీ సర్పంచులు మహమ్మద్‌రియాజ్, శ్రీనివాసరాజు, మాజీ మార్కెట్ కమిటీ ఉపాధ్యక్షులు కెడెం లక్ష్మయ్య, టీడీపీ నాయకులు రామమోహన్‌నాయుడు, శ్రీకాంత్‌రెడ్డి, వెంకటశివారెడ్డి, వెంకటరమణారెడ్డి, ధర్మారెడ్డి, రాఘవులు పాల్గొన్నారు.

## తాగునీటి బోరును ప్రారంభించిన మంత్రి రాంప్రసాద్‌రెడ్డి

**లక్కిరెడ్డిపల్లె, అక్టోబర్ 02, ప్రభాతవార్త :**
మండల పరిధిలోని అనంతపురం గ్రామం హరిజనవాడలో తాగునీటి నిమిత్తం నూతన బోరును రాష్ట్ర రవాణా, యువన క్రీడాశాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్‌రెడ్డి ప్రారంభించారు. గత కొన్ని సంవత్సరాలుగా తాగునీటి కొరకు ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కోవడం జరుగుతుందని, ఎన్నో ఏళ్లుగా నీటి ఎద్దడి నెలకొనడంతో గ్రామానికి ట్యాంకర్ల ద్వారా నీటి ఎద్దడి నెలకొడంతో గ్రామానికి ట్యాంకర్ల ద్వారా నీటి సరఫరా జరుగుతుందని, చౌటుపల్లి హరిజనవాడకు సంబంధించి ఎలాంటి నీటి వనరులు లేవు. గతంలో ఉన్న బోరు ఎండిపోవడంతో నీటి సమస్యతో ఇబ్బందులు పడడం జరుగుతోంది. సమస్యను తెలుసుకొన్న మంత్రితి అక్కడ తాగునీటి బోరు ఏర్పాటుకు చర్యలు తీసుకొన్నారు. శాశ్వత పరిష్కారం చూపే ఉద్దేశంతో మంత్రి స్వయంగా చొరవ తీసుకొని నూతన బోరు వేయించడం జరిగింది. బుధవారం అధికారులతో కలిసి మంత్రి ప్రారంభించారు. తమ గ్రామానికి నీటి సమస్య పరిష్కారం కావడంతో గ్రామస్తులు మంత్రికి కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మండల యువ నాయకులు మదన్‌మోహన్, కాంట్రాక్టర్ పాపయ్య, కావలి ఆంజినేయులు, సహదేవ, మణి, గంటా వెంకటకృష్ణ, ప్రసాద్, జనార్థన్‌రెడ్డి, దేవానందరెడ్డి, దండే శ్రీనివాసులు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.



## నేటినుంచి ఈశ్వరీదేవి మఠంలో దేవి శరన్నవరాత్రి మహోత్సవాలు

**బ్రహ్మంగారిమఠం, అక్టోబర్ 02 (ప్రభాతవార్త ):**
గోవింద మాంబ సమేత శ్రీ జగద్గురు వీరబ్రహ్మేంద్ర స్వామి పుత్రులు పూజ్యశ్రీ గోవింద స్వామిల వారు, ధర్మపత్ని మాతా గిరియాంబ దంపతుల జ్యేష్ఠ పుత్రికగా జన్మించిన పరమేశ్వరి స్వరూపిని జగన్మాతయని ఖ్యాతిగాంచిన శ్రీశ్రీ ఈశ్వరిదేవి మఠంలో భక్తజన ద్రవ్య సహాయంబును ప్రతి సంవత్సరం దేవి శరన్నవరాత్రి మహోత్సవాలు నేటినుంచి 13వ తేది వరకు ఈశ్వరిదేవి మఠం మఠాధిపతులు వీరశివకుమార స్వాముల వారి ఆధ్వర్యంలో వైభవంగా నిర్వహించినట్లు ఈశ్వరిదేవి మఠం కార్యనిర్వాహణాధికారి జగన్‌మోహన్‌రెడ్డి తెలిపారు. ఈ ఉత్సవాలకు భక్తులందరూ విచ్చేసి పూజలలో పాల్గొని అమ్మవారి అనుగ్రహంతో తీర్థ ప్రసాదాలు స్వీకరించాల్సిందిగా కోరారు. ఈ ఉత్సవాలలో ప్రత్యేక పూజలు, అలంకరణలు, సాంస్కృతిక కార్యక్రమాలు ఉంటాయని తెలిపారు.





## మున్సిపల్ కార్యాలయంలో గాంధీజయంతి వేడుకలు

**బద్వేలు అర్బన్ , అక్టోబర్ 02 (ప్రభాతవార్త ):**
అహింస, శాంతి అనే ఆయుధాలను ఉపయోగించి ఆంగ్లేయులను దేశం నుంచి తరిమికొట్టి స్వాతంత్ర్య కాంక్షను నిజంచేసిన గొప్పవ్యక్తి జాతిపిత మహాత్మగాంధీ అని మున్సిపల్ చైర్మన్ రాజగోపాల్‌రెడ్డి, కమిషనర్ నరసింహారెడ్డిలు పేర్కొన్నారు. బుధవారం గాంధీ జయంతి సందర్భంగా మున్సిపల్ కార్యాలయ ఆవరణలో ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ.గాంధీజీ పాటించిన సత్యం , అహింస అనే అంశాలను పాటించి సమాజానికి మార్గదర్శకులుగా నిలవాలన్నారు. దేశ స్వతంత్ర్య సాధనలో గాంధీజీది ఒక ప్రత్యేకత అన్నారు.



## దేశ రాజకీయాల్లోనే నిజాయితీ పరుడు లాల్‌బహుదూర్ శాస్త్రి

**పెనగలూరు, అక్టోబర్02, ప్రభాతవవార్త :**
స్వాతంత్ర్య సమరయోదుడు, భారత దేశ రెండవ ప్రధాని, నిజాయితీ రాజకీయలు చేసిన లాల్ బహుదూర్ శాస్త్రి జయంతి సందర్భంగా మండల కేంద్రంలోని ఆయనకు జనసేన, టిడిపి నాయకులు ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా జనసేన నాయకులు నవీన్ రాజ్ మాట్లాడుతూ ఆయన ఉత్తర ప్రదేశ్‌లోని ఒక పేద కుటుంభంలో పుట్టి ఎన్నో కష్టాలు పడి ఉన్నత చదువులు చదివారన్నారు. స్వాతంత్ర్య ఉద్యమ సమయంలో ఎన్నో సార్లు జైలు జీవితం గడిపారని తెలిపారు. మన దేశానికి స్వాతంత్ర్యం వచ్చిన తరువాత రెండవ ప్రధానిగా ఆయన నిర్వహించిన పాత్ర చరిత్రలో ఎప్పటికీ చెరగని పేజీలుగా ఉంటాయన్నారు. నీతి నిజాయితీ పరిపాలన చేసిన వారిగా చరిత్రలో నిలిచిపోయారని తెలిపారు. ఈ కార్యక్రమంలో టిడిపి, జనసేన నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



## లాల్ బహదూర్ శాస్త్రి జయంతి వేడుకలు

**బద్వేలు , అక్టోబర్ 02 (ప్రభాతవార్త ):**
పట్టణంలోని సిద్దవటం రోడ్డులోని లోకా సమస్త హ్యూమన్‌రైట్స్ సంస్థ కార్యాలయంలో బుదవారం లాల్‌బహదూర్ శాస్త్రి మరియు గాంధీజయంతి వేడుకలను నిర్వహించారు. ఇందులో భాగంగా వారి చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా సంస్థ జాతీయ చైర్మన్ జి.పి.నరసింహులు ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన కిరణ్ స్కూల్ ప్రిన్సిపాల్ రమణ మాట్లాడుతూ శాంతియుత స్వాతంత్ర్య ఉద్యమంలో మన దేశానికి స్వాతంత్ర్యం తేవడంలో ప్రముఖ పాత్ర వహించినది జాతిపిత మహాత్మగాంధీ అన్నారు. అలాగే సత్యంం, అహింసలను పాటించిన బాపు జీవితం ప్రతి ఒక్కరికీ ఆదర్శమన్నారు. అనంతరం లోకా సమస్త హ్యూమన్ రైట్స్ ఉభయ తెలుగు రాష్ట్రాల డైరెక్టర్ నాగేంద్ర, ఏపీరాష్ట్ర కో ఆర్డినేటర్ రఘురాములు మాటాలడుతూ మహాత్మగాంధీతో పాటు మరొక స్వాతంత్ర్య సమరయోధులైన భారతదేశ రెండవ ప్రధానమంత్రి లాల్ బహదూర్ శాస్త్రి జయంతిని జరుపుకోవడం ఆనంద దాయకమన్నారు. ఈ కార్యక్రమంలో సభ్యులు వెంకటరత్నం, వేణు, సతీష్, ఆనంద్, సుధీర్ పాల్గొన్నారు.

